## మతోన్మాద శక్తులారా కబడ్దార్

-సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె.రామస్వామి

మొయినాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:

తెలంగాణ మరో తిరుపతిగా పేరొందిన చిల్కూర్ బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై మతోన్మాదశక్తులు మూకుమ్మడిగావచ్చి దాడిచేయడాన్ని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె.రామస్వామి, భారత కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు, మంగళవారం చిల్కూర్‌లో ప్రధాన అర్చకులు రంగరాజన్ నివాసంలో ఆయనను పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా స్వామ్యవ్యవస్థలో కులమతాలకు తావులేదని ఎవరైనా ఏమతంలోనైనా ఉండొచ్చు. ఏమతాన్ని అయినా స్వీకరించవచ్చు అని రాజ్యాంగంలోనే లిఖించబడిందని, ఆర్‌ఎస్ఎస్ మూకలు దేశవ్యాప్తంగా ప్రతిరోజు ఏదో ఒకచోట దాడులుచేస్తున్నాయని ఇలాంటి దాడులు చేసేవ్యక్తులపైన కఠినమైన చట్టాలు ప్రయోగించి భవిస్యత్తులో పునారావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈదుర్ఘటనకు పాల్ప డిన 20మందిలో ఇంకా దొరకనివారిని త్వరగా పట్టుకొని కఠినచర్యలు తీసుకోవాలని కోరారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## ప్రమాదం దురదృష్టకరం: ప్రభుత్వ చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి

మేడ్చల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:

మహాకుంభమేళా నుండి తిరిగివస్తూ జరిగిన ప్రమాదంలో మృత్యువాతపడటం బాధాకరమని ప్రభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. ఉప్పల్ నియోజకవర్గానికిచెందిన పలువురు కుంభమేళాకు వెళ్లి తిరిగివస్తున్న సమయంలో మధ్యప్రదేశ్‌లోని జబల్పూర్ సమీపంలోగల సినోరా ప్రాంతంలో నిలిచి ఉన్న వాహనాన్ని ట్రక్కు ఢీకొనడంతో చోటుచేసుకున్న ప్రమాదంలో ఏడుగురు మృతిచెందగా, ఇద్దరికి గాయాలయ్యాయి. అందులో కార్తికేయనగర్‌కుచెందిన రాంపల్లి రవికుమార్, బౌరంపేట్ సంతోష్ కుమార్, సోమవారం శశికాంత్, నాచారంకుచెందిన రాజు, మల్లారెడ్డి, తార్నాకకుచెందిన ప్రసాద్, దిల్‌సుఖ్‌నగర్‌కుచెందిన గోల్కొండ ఆనంద్‌కుమార్‌లు మృత్యువాతపడగా, నాచారంకు చెందిన శ్రీరామ్ బాలకృష్ణ, సరూర్‌నగర్‌కుచెందిన సుంకుజ నవీన్‌కు గాయాలయ్యాయి. ఈప్రమాదం గురించి ఆరా తీసిన మహేందర్‌రెడ్డి తీవ్రదిగ్ర్భాంతిని వ్యక్తంచేశారు. ఈప్రమాదంపై మేడ్చల్‌జిల్లా యంత్రాంగంతో పాటు ఆర్డీవో, ఇతర అధికారులతో ఆయన చర్చించారు. బాధితుల మృతదేహాలను నాగపూర్ నుండి తెప్పించేందుకు ఏర్పాట్లుచేశారు.

## వేణుగోపాలస్వామి కళ్యాణం..కమనీయం



ఏదులాబాద్‌లో శ్రీవేణుగోపాలస్వామి కళ్యాణం నిర్వహిస్తున్న ధర్మకర్తలు

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:

ఏదులాబాద్‌లో మంగళవారం శ్రీవేణుగోపాలస్వామి కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది. దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలలోభాగంగా నిత్యం గీతాయజ్ఞాది పూజా కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి. పుణ్యాహవచనము, రాజవిద్య, రాజగుహ్య, విభూతియోగ అధ్యాయము, హవనం, లఘుపూర్ణాహుతి, సేవాకాలము, ఆరగింపు నిర్వహించారు. ఆలయ ఆవరణలోని కళ్యాణ మండపాన్ని వివిధరకాల పూలతో అలంకరించి స్వామికళ్యాణం జరిపించారు. అంతకుముందు పల్లకిలో ఉత్సవమూర్తులను గోవిందనామస్మరణ, మంగళవాయిద్యాల మధ్య ఊరేగింపు జరిపారు. కళ్యాణమండపంలో వేదపండితుల మంత్రోచ్చారణాల మధ్య శ్రీవేణుగోపాలస్వామి, రుక్మిణీ, సత్యభామ ఉత్సవమూర్తులకు కళ్యాణం నిర్వహించారు. పలువురు దంపతులు విచ్చేసి స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించుకున్నారు. అనంతరం ఆలయంలో భక్తులు బారులుతీరి స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఏదులాబాద్ నుంచే కాక హైదరాబాద్ నగరం నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామికళ్యాణం తిలకించారు. ఈసందర్భంగా ధర్మకర్తలు భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదవితరణ చేశారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు అంబారీపేట వంశస్థులు ఉత్సవాల్లో కళ్యాణోత్సవం సందర్భంగా తగిన ఏర్పాట్లుచేశారు. బుధవారం సాయంత్రం 6గంటలకు స్వామి విమాన రథోత్సవం నిర్వహిస్తామని, రథంపై ఉత్సవమూర్తులను గ్రామంలో ఊరేగిస్తామని భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని ధర్మకర్తలు కోరారు.

## వంతెన నిర్మాణ పనులకు భూసర్వే చేయించిన తహసీల్దార్



సర్వే చేయిస్తున్న తహసీల్దార్ గౌతమ్‌కుమార్

మొయినాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:

నక్కలపల్లి గ్రామంనుండి శాబాద్‌మండలానికి దారి లేకపోవడంతో ఈసీ వాగుపై నూతన వంతెన నిర్మాణపనులు ప్రారంభించారు. చుట్టుపక్కల రైతులు మా భూముల్లో నుండి వెళుతుందని అడ్డుచెప్పడంతో నక్కలపల్లి గ్రామస్థుల కోరిక మేరకు మంగళవారం వంతెన నిర్మాణానికి భూమలును మొయినాబాద్ తహసీల్దార్ గౌతమ్‌కుమార్ స్థలాన్నిపరిశీలించి సర్వేయర్ జలజ, రెవెన్యూబృందంతో సర్వే నిర్వహించారు, సర్వేలో నక్షాధారంగా నక్షదారి సర్వేనెంబర్లను గుర్తించారు. నిర్మాణపనులను కొనసాగించుకోవచ్చని, ఎలాంటి అభ్యంతరాలు లేవని తేల్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చుట్టుపక్కన రైతులు నిర్మాణ పనులను ఆపడంతో గ్రామస్థులంతా సోమవారం నాకు వినతిపత్రం అందజేశారు. బ్రిడ్జిలేక నిత్యం చుట్టుపక్కలగ్రామాల ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని, బ్రిడ్జిపనులు ప్రారంభిస్తుంటే ఇబ్బందులు పెడుతున్నారని మా దృష్టికి తీసుకురావడంతో మంగళవారం ఉదయం రెవెన్యూబృందంతో కలిసి బ్రిడ్జినిర్మాణానికి రెవెన్యూపరిధిలో నక్షబాటలో ఉన్న సర్వేనెంబర్లను ప్రత్యేకంగా గుర్తించడం జరిగిందని, చుట్టుపక్కలరైతులకు వారిభూముల గూర్చి ఇబ్బందులు ఉంటే వారి భూముల హద్దుల సర్వేకొరకు దరఖాస్తు పెట్టుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ గౌతమ్‌కుమార్, సర్వేయర్ జలజ, వారిబృందం, ఆర్ఐలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు,

## పోలీసు-శాఖలో అవినీతి చేప..

-ఏసిబి వలలో ధారూరు ఎస్ఐ వేణుగోపాల్‌గౌడ్



ఏసిబి అధికారులకు చిక్కిన ధారూరు ఎస్ఐ వేణుగోపాల్‌గౌడ్, డ్రైవర్ బీరప్ప

ధారూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:

సామాన్యులకు కష్టం వచ్చిందంటే చాలు మొదటగా గుర్తుకువచ్చేది పోలీస్‌స్టేషన్. పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళి ఫిర్యాదుచేస్తే తమకు న్యాయం జరుగుతుందని సామాన్యులు భావిస్తారు. కానీ పోలీసుశాఖలో ఉన్న కొంతమంది అధికారులు మాత్రం సామాన్యుల కన్నీళ్ళతో పనిలేదన్నట్లుగా వ్యవహరిస్తారు. డబ్బులిస్తే కానీ పని జరుగదన్నట్లుగా వ్యవహరిస్తారు. ఇలాంటి కోవకుచెందిన ఎస్ఐ వ్యవహారశైలిపై ఫిర్యాదుదారులు విసిగివేసారి పోయారు. అవినీతి నిరోధకశాఖ అధికారులను ఆశ్రయించారు. చివరకు ఆ అవినీతి ఎస్ఐ లంచం తీసుకుంటూ ఏసిబి అధికారులకు చిక్కాడు. వివరాల్లోకి వెళితే..వికారాబాద్ జిల్లా ధారూరు ఎస్ఐగా విధులునిర్వహిస్తున్న వేణుగోపాల్‌గౌడ్ మండలపరిధిలోని నాగసముందర్ గ్రామానికిచెందిన దాయాదులభూమికి సంబంధించిన కేసువిషయంలో స్టేషన్‌బెయిల్ ఇచ్చేందుకు, కేసులో ఉన్న ఓ ఫిర్యాదుదారునిపేరును తొలగించేందుకు రూ.50వేలు లంచం డిమాండ్‌చేశారు. ఈవిషయమై బాధితులు ఏసిబి అధికారులను ఆశ్రయించారు. మంగళవారం బాధితుడివద్ద నుంచి ఎస్ఐ వేణుగోపాల్‌గౌడ్, అతనిడ్రైవర్ బీరప్పలు రూ.30వేలు లంచం తీసుకుంటుండగా ఏసిబి అధికారులకు చిక్కారు. నిందితులు ఎస్ఐ వేణు గోపాల్‌గౌడ్, అతని డ్రైవర్ బీరప్పలను అదుపులోకి తీసుకుని నాంపల్లి ఏసిబి కోర్టులో హాజరు పర్చనున్నట్లు ఏసిబి అధికారులు తెలిపారు.

## కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

యాచారం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:

యాచారం మండలపరిధిలోని మొండిగౌరెల్లిగ్రామంలో నేడు కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు మొండిగౌరెల్లి మాజీ సర్పంచి ఏడెల్లి యాదయ్య తెలిపారు. మంగళవారం ఆయన ఒక ప్రకటనలో మొండిగౌరెల్లి గ్రామంలో రానున్న స్థానికసంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గ్రామశాఖ నిర్వాహకులను ఏర్పాటు చేయుట కోసం, ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్‌పార్టీనుండి ప్రజాప్రతినిధులను భారీమెజార్టీతో గెలిపించుకునేందుకు కార్యాచరణకు ఈసమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

# ప్రతి పేదవాడి సొంత ఇంటి కల నెరవేరుస్తాం

-అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్



నమూనాగృహానికి శంకుస్థాపనచేస్తున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్



మల్‌చేట్‌పల్లితండాలో ఎన్ఆర్ఈజీఎస్ కింద చేపట్టిన సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్

వికారాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:

అర్హతగల ప్రతిపేదవాడికి ఇందిరమ్మ ఇల్లుమంజూరీకై చర్యలు తీసుకుంటామని రాష్ట్రశాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. మంగళవారం వికారాబాద్ మండలపరిషత్ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇల్లు నమూనా గృహానికి ఆయన భూమిపూజచేసి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు ఇల్లులేని ప్రతి పేదవాడికి ఇంటినిర్మాణం చేసుకునేందుకు పనులు మొదలుపెట్టడం జరిగిందన్నారు. ముందుగా రాష్ట్రంలోని అతినిరుపేదలైన ప్రజలకు మొదటివిడతగా ఇళ్లు మంజూరుచేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇళ్లనిర్మాణంలో ప్రాధాన్యత క్రమంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అవకాశాన్ని కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం తీసుకున్న మంచినిర్ణయానికి ప్రతి ఒక్కరు తోడ్పాటునందిస్తూ, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. రెండోవిడతలో బండలు కలిగి ఉన్న ఇళ్లను గుర్తించి అట్టివారికి కూడా ప్రభుత్వం సహాయం చేస్తుందని ఆయన తెలిపారు. ఇళ్లకోసం ఎంపికచేసే లబ్దిదారుల విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా అర్హులైన వారిని ఎంపికచేసి లబ్ది చేకూరే విధంగా అధికారులు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అదనపుకలెక్టర్ సుధీర్, ఆర్డీఓ వాసుచంద్ర, హౌసింగ్ ప్రాజెక్ట్‌డైరెక్టర్ కృష్ణయ్య, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, పిఏసిఎస్ డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్టీఏ సభ్యులు జాఫర్ పాల్గొన్నారు.

కోట్‌పల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త;

నియోజక వర్గంలో ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల నెరవేరుస్తానని తెలంగాణరాష్ట్ర శాసనసభసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. మంగళవారం కోట్‌పల్లిమండలంలో ఎన్ఆర్ఈజీఎస్, ఎస్‌డిఎఫ్‌నిధులు, 4,65లక్షల వ్యయంతో చేపట్టిన పనులను ఆయన ప్రారంభించారు. ఎన్నారంగ్రామంలో ఎస్ఆర్ఈజీఎస్‌కింద రూ.40లక్షలు, మోత్కుపల్లిగ్రామంలో రూ.40లక్షలు, బార్వాద్‌లో రూ.50లక్షలు, ఎస్‌డిఎఫ్‌నిధులకింద రూ.10లక్షలు, కంకణాలపల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.35 లక్షలు, కొత్తపల్లిగ్రామంలో ఎస్ఆర్ఈజీఎస్‌కింద రూ.35లక్షలు, ఎన్కెపల్లిగ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.25లక్షలు, జిన్నారంగ్రామంలోఎన్ఆర్ఈజీఎస్‌కింద రూ.25లక్షలు, రాంపూర్‌గ్రామంలో రూ.30లక్షలు, బీరోల్‌గ్రామంలో రూ.10లక్షలు, పర్మిషన్ రోడ్డుకు రూ.20లక్షలు, గ్రామపంచాయతీ బిల్డింగ్‌వర్కు రూ.16 లక్షలు, మల్‌చేట్‌పల్లితాండకు ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.50లక్షలు, మనఊరు-మనబడికింద రూ.23లక్షల 44వేలు, మద్గుల్‌తాండకు రూ.20లక్షలు, కరీంపూర్ గ్రామానికి రూ.20లక్షల వ్యయంతో చేపట్టిన సిసిరోడ్లు, పలుమౌలిక వసతులుకల్పించి చేపట్టినపనులను ఆయన ప్రారంభించి, అనంతరం కోట్‌పల్లి తహసీల్దార్ కార్యాలయంలో 16మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈసందర్భంగావారు మాట్లాడుతూ, అభివృద్ధి, సంక్షేమఫలాలను ప్రతి ఒక్కరికీ చేరేలా కృషిచేస్తామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల మేరకు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను కేటాయించడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని అయన సూచించారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సిపిఓ అశోక్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ డానియేల్, పంచాయతీరాజ్ ఈఈ సత్యనారాయణరెడ్డి, డిఈ జితేందర్, ఎపిఓ ఏల్లిషా, కోట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్‌నాయక్, వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్మన్ అంజయ్య, పంచాయతీ కార్యదర్శులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ జాతర గోడపత్రిక విడుదల చేసిన ముఖ్యమంత్రి

-భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సూచన

-21న పోలేపల్లికి ముఖ్యమంత్రి వచ్చే అవకాశం

దుద్యాల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:

మండలంలోని పోలేపల్లిగ్రామంలో వెలసిన ఎల్లమ్మదేవత బ్రహ్మోత్సవాలు ఈనెల 20నుండి 24వరకు జరగనున్నాయి. అందుకు సంబంధించిన గోడపత్రికను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. హైదరాబాద్‌లోని తననివాసంలో ఆలయ ఈవో రాజేందర్‌రెడ్డి, చైర్మన్ జయరాములు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శేఖర్, సంజీవరెడ్డి, మేర్గు వెంకటయ్య, పులిందర్‌రెడ్డి, సిసి వెంకటయ్యలతో పాటు పలువురు కార్యకర్తల సమక్షంలో గోడపత్రికను విడుదల చేశారు. ఈసందర్భంగా జాతరకు రావాలని మండలనాయకులు కోరగా సానుకూలంగా స్పందిస్తూ ఈనెల 21న వస్తున్నారని నాయకులు తెలిపారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ, మేడారం తర్వాత అంతటి పెద్ద జాతర పోలేపల్లి ఎల్లమ్మ జాతర అన్నారు. ఈజాతరకు తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రల నుండి భక్తులు అధికసంఖ్యలో తరలివస్తారని ఇబ్బందులు కలగకుండా అన్నిరకాల వసతులు కల్పించాలని సూచించారు. త్రాగునీటిసౌకర్యం ఏర్పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించినట్లు నాయకులు తెలిపారు.



ఎల్లమ్మజాతర గోడపత్రికను విడుదల చేస్తున్న ముఖ్యమంత్రి

## హత్యకేసులో నిందితులకు జీవితఖైదు

-జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి

మర్పల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:

మర్పల్లి పోలీస్‌స్టేషన్‌పరిధిలో నమోదైన హత్యానేరంలో నిందితులకు జీవితఖైదు, ఒక్కొకరికి 1000 రూపాయలు జరిమాన, నేరస్థులు ఒకవేళ 1000 రూపాయలు కట్టకపోతే 6నెలల సాధారణ జైలుశిక్ష విధిస్తూ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్ జడ్జి డాక్టర్ సున్నం శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం తీర్పు ఇవ్వడం జరిగిందని జిల్లా ఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కేసుకు సంబంధించిన వివరాలు ఈవిధంగా ఉన్నాయి. తేది27.12.2014, ఘనాపూరంగ్రామం మర్పల్లి మండలానికిచెందిన పట్లోళ్ల సంగమ్మభర్త బస్వరాజ్ వృత్తి: కూలి, కులం: బలిజనుండి అందినఫిర్యాదు ఏమనగా, తనస్వగ్రామం ఘనాపూర్ బ్రతుకు తెరువుకోసం ఇస్నాపూర్‌లోనివాసం ఉంటున్నామని, తేది27.12.2014 తన బావ పట్లోళ్ల మల్శెట్టి చనిపోవడంతో ఫిర్యాదుదారు తన కుటుంబసభ్యులతో కలసి అంత్యక్రియల అనంతరం తన స్వగ్రామం ఘనాపూర్ వచ్చింది. అంత్యక్రియల అనంతరం రాత్రి సుమారు 9.30గంటలకు తన కుటుంబసభ్యులతో కలసి తన ఇంటిముందు మంట కాచుకుంటుండగా తమ గ్రామస్థులైన పట్లోళ్ల శ్రీను, మల్లేశం(మల్లన్నపటేల్), సలీం, శివయ్య పటేల్‌లు, గతసంవత్సరం అమృతంపటేల్‌ను చంపినవిషయాన్ని మనసులో ఉంచుకుని ఫిర్యాది ఇంటి దగ్గరకు వచ్చి ఆమె చిన్నకుమారుడైన పట్లోళ్ల సురేశ్(28)ను ఇంట్లో నుంచి గుంజుకువచ్చి కత్తులతో, రాళ్ళతో దాడిచేసి కొట్టి చంపినారని అప్పటి మర్పల్లి యస్ఐ అరుణ్‌కుమార్ కేసునమోదు చేయడం జరిగింది. అనంతరం అప్పటి మోమిన్‌పేట్ సిఐ ఎ.వి.రంగా కేసు దర్యాప్తుచేసి కోర్టునందు ఛార్జ్‌షీట్‌ను సమర్పించగా వాదోపవాదాలు విన్న డిస్ట్రిక్ట్ అండ్ సెషన్ జడ్జ్ సున్నం శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం నిందితులు పట్లోళ్ల శ్రీనివాస్ ఎ2 మల్లేశంపటేల్ ఎ3, సలీం ఎ4, శివయ్యపటేల్‌ను జీవితఖైదు, ఒక్కొక్కరికి 1000 రూపాయల జరిమాన విధించారని, జరిమాన కట్టనిపక్షంలో మరో 6నెలల పాటు సాధారణ జైలుశిక్ష విధించడం జరిగిందని తెలిపారు.

## పల్లెల్లో ఇంటింటికీ ఇంటర్‌నెట్ సౌకర్యం

-హాజీపల్లి గ్రామాన్ని సందర్శించిన వరల్డ్ బ్యాంక్ టీం

-వారం క్రితం పైలెట్ ప్రాజెక్టుగా 70ఇండ్లకు ఇంటర్‌నెట్ కనెక్షన్లు

-ఇంటర్‌నెట్ పనితీరును పరిశీలించిన టీ-ఫైబర్ యూనిట్ సభ్యులు

-వరల్డ్ బ్యాంక్ టీంకు ఘన స్వాగతం పలికిన గ్రామస్థులు



వరల్డ్ టీం సభ్యులకు స్వాగతం పలుకుతున్న హాజీపల్లి గ్రామప్రజలు

షాద్‌నగర్ రూరల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రతిపల్లెకు ఇంటర్‌నెట్ సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో సిఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించిన పథకాన్ని పైలెట్ ప్రాజెక్టుగా మంగళవారం రంగారెడ్డిజిల్లా ఫరూఖ్‌నగర్ మండలం హాజీపల్లి గ్రామంలో వైఫై ఇంటర్‌నెట్ సేవలను వరల్డ్ బ్యాంక్ టీం కింబర్లీ జాన్స్, సీవ్ సాన్జ్ విబి, ఇష్రామెహతా, అరుణ్‌శర్మలు ప్రారంభించారు. టీ-ఫైబర్ వేణుప్రసాద్ ఆధ్వర్యంలో హాజీపల్లి గ్రామాన్ని సందర్శించిన వరల్డ్ బ్యాంక్ టీం గ్రామంలో ఇంటర్‌నెట్ పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా వారికి గ్రామప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం వారు స్థానిక మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణలో రూ.300కే ఇంటర్‌నెట్ కనెక్షన్ అందించడం జరుగుతుందని మొదటి దశలో 2,096 గ్రామ పంచాయతీల్లో ప్రారంభించడం జరుగుతుందని, పైలెట్ ప్రాజెక్టుగా రంగారెడ్డి, సంగారెడ్డి, పెద్దపల్లి, నారాయణపేటలను ఎంచుకోవడం జరిగిందని అందులోభాగంగానే రంగారెడ్డిజిల్లా ఫరూఖ్‌నగర్‌మండల పరిధిలోని ఆదర్శగ్రామమైన హాజీపల్లిగ్రామాన్ని ఎంచుకోవడం జరిగిందన్నారు. వారంక్రితమే గ్రామంలో 270ఇళ్లకు గాను 70ఇళ్లకు ఇంటర్‌నెట్ కనెక్షన్లు ఇవ్వడం జరిగిందని, నేడు వాటి పనితీరు పరిశీలించడానికి ఇక్కడికి రావడం జరిగిందన్నారు. రూ.300కే ఇంటింటికీ ఇంటర్‌నెట్ కనెక్షన్ ఇవ్వాలని, ప్రపంచంతో పడేలా పల్లెలను తీర్చిదిద్దాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఈప్రాజెక్టును ప్రారంభించడం జరిగిందన్నారు. దశలవారీగా ప్రభుత్వం ప్రాజెక్టును అన్నిగ్రామాలకు తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈకనెక్షన్ తీసుకుంటే వర్చువల్ నెట్‌వర్క్‌తో పాటు టెలిఫోన్, పలు తెలుగు ఓటిటిలను గ్రామీణప్రజలు తిలకించవచ్చు. దేశంలోని అన్ని గ్రామాలకు ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం భారత్‌నెట్ పేరుతో పథకాన్ని ప్రారంభించిందన్నారు. ఇటీవలే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈపథకాన్ని ప్రారంభించారని పేర్కొన్నారు. టివినే కంప్యూటర్‌గా మారనుండటంతో విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే అవకాశముందన్నారు. ప్రతి గ్రామంలోనూ జంక్షన్లు, ఇతర చోట్ల కూడా అత్యాధునిక సిసి కెమెరాలను ఏర్పాటుచేసి ఫైబర్‌నెట్‌తో అనుసంధానం చేయబోతున్నామన్నారు. ఇవి ప్రతి పోలీస్‌స్టేషన్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం అయ్యేవిధంగా ఉంటాయన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు హైస్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ అనుసంధానంతో పాటు డిజిటల్ సేవలు అందించడమే లక్ష్యమని టీఫైబర్ సంస్థ ఎండీ వేణుప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డిజిల్లా పంచాయతీ అధికారి సురేష్‌మోహన్, మండలపరిషత్ అభివృద్ధి అధికారి ఫరూఖ్‌నగర్ మండలం బన్సీలాల్, ఫరూఖ్‌నగర్ మండల పంచాయతీ అధికారి జయంత్‌రెడ్డి, హాజీపల్లి గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి కరుణశ్రీ, పంచాయతీ కార్యదర్శి హనుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చెల్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ ఏర్పాటు

మేడ్చల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:

రాష్ట్రంలోనే మొదటి సారిగా ఏర్పాటుచేసిన ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్‌తో రైతులకు ఎంతోమేలు జరుగుతుందని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ మండలంలోని పూడూర్‌గ్రామంలో రూ.4.70కోట్ల కేంద్రం నిధులతో ఏర్పాటుచేసిన ఫుడ్‌ప్రాసెసింగ్‌యూనిట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనిట్ ఏర్పాటుతో కూరగాయల రైతులకు లబ్ధిచేకూరనుందని, కూరగాయలను ప్రాసెస్ చేయడంతోపాటు నిలువచేసుకోవడం, సాస్‌చేసి విక్రయించుకోవచ్చని అన్నారు. నగరానికి చేరువలో ఉన్న ఈయూనిట్‌లో ప్రాసెస్‌చేసిన కూరగాయలను అధికధరకు నగరవాసులకు విక్రయించి లాభాన్ని ఆర్జించవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు అందిపుచ్చుకుని లబ్ధి పొందాలన్నారు. కార్యక్రమంలో పూడూర్ గ్రామ సొసైటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, మేడ్చల్ సొసైటీ చైర్మన్ రణదీప్‌రెడ్డి, మాజీసర్పంచ్ బాబుయాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పూడూర్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

## జన్మదిన వేడుకల్లో మద్యంతాగి దళితయువకుడు మృతి

చేవెళ్ల, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:

అంతారం మాజీ ఎంపిటిసి కావలి సుజాత కుమారుడు కావలి వెంకటేష్ జన్మదినవేడుకల్లో దళితయువకుడు మద్యంతాగి మృతిచెందిన సంఘటన చేవెళ్ల పోలీస్‌పరిధిలో జరిగింది. చేవెళ్ల ఎస్ఐ సంతోష్‌రెడ్డి, గ్రామస్థులకథనం ప్రకారం అంతారం గ్రామం మాజీ ఎంపిటిసి కావలి సుజాత కుమారుడు కావలి వెంకటేష్ జన్మదినం సందర్భంగా అంతారం గ్రామశివారులోని చేవెళ్ల సహకారసంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి ఫాంహౌజ్‌లో ఏర్పాట్లు చేశారు. అంతారంగ్రామానికి చెందిన దళితయువకుడు బాకాపురం రమేష్ ఈనెల 10వ తేదీన ఉదయం 10గంటలకు కూలీపనికివెళ్లి సాయంత్రం 5.30గంటలకు ఇంటికి వచ్చాడని తెలిపారు. అంతారం గ్రామశివారులోని చేవెళ్లకుచెందిన డివిఆర్ ఫాంహౌజ్‌లో అంతారంగ్రామం మాజీ ఎంపిటిసి కావలి సుజాత కుమారుడు కావలి వెంకటేష్ జన్మదినం ఫంక్షన్ ఉందని గ్రామస్థులతో పాటు బాకాపురం రమేష్ వెళ్లాడని తెలిపారు. కావలి వెంకటేష్ జన్మదినాన్ని గ్రామస్థులు మందు, డిజెతో ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకల్లో మద్యంను ఎక్కువగాతాగి రమేష్ సుమారు అర్ధరాత్రి 12గంటలకు కింద పడిపోయాడని తెలిపారు. అంతారంగ్రామానికి చెందిన సుధాకర్ గ్రామానికి వచ్చి భార్య బాకాపురం స్వప్నకు జన్మదినవేడుకల్లో రమేష్ కిందపడిపోయాడని, ఫిట్స్ వచ్చిందని, వెంటనే చేవెళ్ల ప్రభుత్వ అసుపత్రికి తరలించి చికిత్స పొందుతూ మృతిచెందాడని తెలిపారు. చేవెళ్ల అసుపత్రికి వెళ్లి చూడగా నాభర్త మృతిచెందాడని, నాభర్తకు అప్పుడప్పుడు ఫిట్స్ వస్తుంటాయని, జన్మదినవేడుకల్లో కూడా ఫిట్స్ రావడంతోనే చనిపోయి ఉంటాడని, నాభర్త మరణంలో నాకు ఎలాంటి అనుమానంలేదని మృతునిభార్య బాకాపురం స్వప్న పోలీసులకు ఫిర్యాదుచేశారు. బాకారపుం స్వప్న ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సంతోష్‌రెడ్డి తెలిపారు. ఇదిలా ఉండగా అనధికారికంగా ఫాంహౌజ్‌లో బర్త్‌డే ఫంక్షన్ చేయడంతోపాటు మద్యం ఎక్కువగా తాగుతుండగా, అనుమతిలేకుండా డిజె పెట్టి సౌండ్‌పొల్యూషన్‌తో చనిపోయాడా? లేక నిజంగానే ఫిట్స్‌తోచనిపోయాడా? అని గ్రామస్థులు సందేహం వ్యక్తంచేస్తున్నారు. స్థానికసంస్థల ఎన్నికలు సమీపిస్తుండటంతో గ్రామాల్లో ఇలాంటి మందు దావత్‌లు ప్రారంభం అయ్యాయి. ఈమందుదావత్‌ల్లో ఓటుబ్యాంకు గల దళితుల యువకులు మాత్రమే బలౌతున్నట్లు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. అంతారంగ్రామం మాజీ ఎంపిటిసి కావలి సుజాత కుమారుడు కావలి వెంకటేష్ జన్మదినం ఫంక్షన్‌లో బాకాపురం రమేష్ మృతికి నష్టపరిహారంగా పదిలక్షల రూపాయలను వెలకట్టారు. ఫాంహౌజ్ యజమానులు, కావలి వెంకటేష్‌లు మృతుడి కుటుంబానికి పదిలక్షల రూపాయలు అందజేస్తామని ఒప్పుకున్నట్లు గ్రామస్థులు తెలిపారు. దళితుడి ప్రాణంఖరీదు అక్షరాలా పదిలక్షలుగా నిర్ధారించారని గ్రామస్థులు వెల్లడించారు. దళితయువకులు మద్యానికి బానిసలు కాకండంటూ జుట్టు కుమార్ కోరుతున్నారు.


కుటుంబ పెద్ద మృతితో రోదిస్తున్న మహిళ

# అంతులేని విషాదం

-మహాకుంభమేళ రోడ్డు ప్రమాద ఘటనతో నాచారంలో విషాదచాయలు
-నాచారం, తార్నాక, మూసారాంబాగ్‌కు చెందిన ఏడుగురు మృతి


రోదిస్తున్న మహిళ


నాచారం కార్తికేయనగర్, రాఘవేంద్రనగర్‌లో మృతుల కుటుంబాలను పమార్శించేందుకు వచ్చిన స్థానిక జనం, వారి కుటుంబ సభ్యులు

**నాచారం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** ప్రయాగ్‌రాజ్ కుంభమేళ అమృతస్నానాలకు నగరం నుంచి వెళ్లిన భక్తులు అనుకోని ప్రమాదంతో అనంత లోకాలకు వెళ్లిన ఘటన వారి కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది. కుంభమేళకు వెళ్లి తిరిగి మంగళవారం వస్తుండగా ఎన్‌హెచ్...30 పై మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ జిల్లా సిహురా వద్ద వీరు ప్రయాణిస్తున్న మినీ బస్సులు లారీ ఢీ కొట్టింది. ఈ ఘోర రోడ్డు ప్రమాదంతో అక్కడికక్కడే ఏడుగురు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ప్రమాద ఘటనతో నాచారం, తార్నాక, ముసారంబాగ్ తదితర ప్రాంతాల్లో విషాద చాయలు అలుముకున్నారు. ఎక్కడ చూసినా ప్రజలు అయ్యో పాపం అంటూ తమ ఆవేదనను వెలుబుచ్చగా ..మృతుల కుటుంబాల్లో ఆర్థనాదాలు మిన్నంటాయి. మృతులందరు స్నేహితుల కుటుంబాలే కావడంతో నాచారంలో మరింత విషాదం అలుముకుంది. తొమ్మిది మంది మహాకుంభమేళకు వెళ్లి తిరిగి వస్తుండగా ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శనివారం నగరం నుంచి ప్రయాగ్‌రాజ్‌కు మిని బస్సులో వెళ్లిన వారు తిరిగిరాని లోకాలకు వెళ్లారు.తొమ్మిది మంది కలిసి మినిబస్సులో వెళ్లారు. ఇందులో ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరు తీవ్రగాయాలకు గురై ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు. నాచారం కార్తికేయ నగర్ తిరుమల మేడికల్ షాపు నిర్వహించే రాంపల్లి రవి కుమార్ (56), నాచారం కార్తికేయ నగర్ సాయిలీల అపార్ట్‌మెంట్‌లో ఉంటున్న చెందిన బోరం పేట సంతోష్ (47),కు ఇద్దరు పిల్లలు గోల్డ్ స్మిత్ వ్యాపారం చేస్తుంటాడు. కార్తికేయనగర్‌లో నివసించే పాల వ్యాపారం చేసే సురకంటి మల్లారెడ్డి (54)కు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. అదేవిదంగా నాచారం శ్రీరామ్ నగర్ ఎర్రగుంట ప్రాంతానికి చెందిన డ్రైవర్ కల్కూరి రాజు (38) కు ఇద్దరు కుమారులు ఉన్నారు. నాచారం రాఘవేంద్ర నగర్‌కు చెందిన సోమవరం శశి కాంత్ (38) సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఈయనకు ఇద్దరు కూతుళ్లు, ఒక కొడుకు. మలక్‌పేట్ ముసారం బాగ్ కు చెందిన ఆనంద్ కుమార్ (47), తార్నాక గోకుల్ నగర్ కు చెందిన బ్యాంకు ఆఫ్ బరోడాలో పనిచేసే టి.వెంకట ప్రసాద్(55) మృతి చెందారు. వీరితో చైతన్యపురికి చెందిన నవీన్ చారీ, నాచారం కార్తికేయ నగర్‌కు చెందిన శ్రీరామ్ బాలకృష్ణ(62)లకు గాయాలై ప్రమాదం జరిగిన పట్టణంలో చికిత్స పొందుతున్నారు.

# మీసేవ కేంద్రాలకు పరుగులు

-కేంద్రాల వద్ద నెలకొన్న రద్దీ
-పలు కేంద్రాల్లో సాంకేతిక లోపాలు...అధిక చార్జీల వసూల్

**అత్తాపూర్ ఫిబ్రవరి11,ప్రభాతవార్త :** గత 10 సంవత్సరాలుగా ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో పలువురు ఆశగా ఎదురుచూస్తున్నారు.ఈ క్రమంలో సోమవారం నూతన రేషన్ కార్డులో పేర్ల నమోదును ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఓ ప్రకటన జారి చేయడంతో రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ పోర్టల్ మీ సేవ కేంద్రాలలో అందుబాటులోకి వచ్చింది.దింతో స్థానిక ప్రజలు మీసేవ కేంద్రాలకు పరుగులు తీయడంతో నగరంలోని పలు మీ సేవ కేంద్రాలు ప్రజలతో కిటకిటలాడుతున్నాయి.మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పర్‌పల్లి పిల్లర్ 179 దగ్గర ఉన్న ఓ మీసేవ కేంద్రానికి రేషన్ కార్డు కోసం ప్రజలు దరఖాస్తు చేసుకోవడానికి రావడంతో రద్దీ నెలకొంది.దీంతో వారు గంటల కోద్ది క్యూలైన్‌లో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడింది.రేషన్ కార్డు దరఖాస్తు కోసం కుటుంబ సభ్యుల ఆధారు కార్డుతో పాటు ఇంటి విద్యుత్తు బిల్లు తప్పనిసరి తీసుకెళ్లాలి.రేషన్ కార్డు దరఖాస్తు కోసం రూ.50 మాత్రమే స్వీకరించాల్సి ఉండగా కొందరు ఇదే అదనుగా అధిక చార్జీలు వసూల్ చేస్తున్నట్లు తెలుస్తుంది.అదేవిధంగా మరికొన్ని కేంద్రాల వద్ద సాంకేతిక లోపాలు తలెత్తడంతో గంటల కొద్ది నిరీక్షించాల్సి వస్తుంది.



ఉప్పర్‌పల్లిలో ఓ మీసేవ కేంద్రం వద్ద రద్ధీ దృశ్యం

**మళ్లీ దరఖాస్తు చేయనక్కర్లేదు :**
రేషన్‌కార్డుల కోసం ప్రజాపాలన,కులగణన,ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్నవారు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని పౌరసరఫరాల శాఖ అధికారులు వెల్లడించారు.ప్రజాపాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తున్నామని కాబట్టి వారు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన పని లేదని పేర్కొన్నారు.

## కుష్టువ్యాధి నిర్మూలనకు ప్రజలు సహకరించాలి

**అత్తాపూర్ ఫిబ్రవరి11,ప్రభాతవార్త :**
కుష్టువ్యాధి నిర్ధారణ, నిర్మూలనకు ప్రజలు అందరూ సహకరించాలని శివరాం పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డి పి ఎం ఓ లింగ నాయక్, పబ్లిక్ హెల్త్ మేనేజర్ గౌరీ తెలిపారు. మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిదిలో మార్కండేయ నగర్ ప్లాస్టిక్ కంపెనీలో కార్మికులకు, స్థానికులకు స్పర్శ లేని మచ్చలు కుష్టువ్యాధి కావచ్చు అనే అంశంపై మంగళవారం అవగాహన కల్పించారు. అదేవిదంగా వారిచే ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మైక్రో బ్యాక్టీరియాలెప్రే అనే క్రిమి వల్ల వచ్చే కుష్టువ్యాధి ఇతర అంటు వ్యాధుల్లాంటిదని, కుష్టువ్యాధి నిర్ధారణ అయ్యాక, చికిత్స సక్రమంగా తీసుకుంటే ఏ దశలో ఉన్నా పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. బహుళ ఔషధ చికిత్సతో పూర్తిగా నివారణపొంది, సామాజిక జీవనం గడపవచ్చని తెలిపారు.ఈ చికిత్స అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా లభిస్తాయని చెప్పారు. శరీరంపై పాలిపోయిన, ఎరుపు లేదా రాగి వర్ణంగల, స్పర్శ లేని మచ్చలుంటే మీ ఇంటి దగ్గరకు వచ్చి సర్వే నిర్వహిస్తున్న సామాజిక ఆశ కార్యకర్తలకు చెప్పి వ్యాధి నిర్ధారణలో సహకరించి, కుష్ఠు వ్యాధి రహిత సమాజానికి చేయూత నివ్వండని ప్రజలను కోరారు. అదేవిదంగా వ్యాధిని ఆరంభ దశలో గుర్తించి చికిత్స అందిస్తే అంగవైకల్యం రాకుండా నివారించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, మార్కండేయ నగర్ ఆశవర్కర్ మంగ పాల్గొన్నారు.

## పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి



సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో వైశ్య వికాస వేదిక ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న కాచం సత్యనారాయణ గుప్త తదితర సభ్యులు

**అత్తాపూర్ ఫిబ్రవరి11,ప్రభాతవార్త :** బిజెపి వ్యవస్థాపకులు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా అత్తాపూర్ డివిజన్ అధ్యక్షులు వెంకటేష్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి జిల్లా సెక్రెటరీ కొమురయ్య పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాడం సుధాకర్ జిల్లా కౌన్సిల్ మెంబర్ విజయకుమార్ అధికార ప్రతినిధి రాచూరి రాజశేఖర్ కిరణ్ చారి ప్రణాభక్త సమాజం అధ్యక్షులు నరసింహ అశోక్ బర్ల మల్లారెడ్డి జయానాంద్ రెడ్డి జగన్ శశికాంత్ శర్మ శేఖర్ పొట్ట హరినాథ్ రాజు పైల్వాన్ ఉమా విజయ్ రావత్ గురుప్రీత్ సింగ్ సంతోష్ శివ రాజ్ గౌడ్ బి సతీష్ ఎస్ శ్రీనివాస్ సందీప్ ఎస్ అశోక్ ఎల్ వెంకటేష్ రాము పి సుధాకర్ రెడ్డి కాడమ్ నర్సింగ్ శేఖర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై కొనసాగుతున్న దాడులు

**అత్తాపూర్ ఫిబ్రవరి11,ప్రభాతవార్త :**
ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల పై రవాణా శాఖ అధికారుల దాడులు కొనసాగుతున్నాయి.నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై అధికారులు ప్రత్యేక ఫోకస్ పెట్టారు.రంగారెడ్డి జిల్లా ఉప రవాణా శాఖ అధికారి సదానందం ఆదేశాల మేరకు మంగళవారం ఆరంఘర్, శంషాబాద్‌లో ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను అధికారులు తనిఖీలు చేశారు.ఈ మేరకు రాష్ట్ర టాక్స్ కట్టకుండా చెలామణీ అవుతున్న ప్రైవేటు ట్రావెల్స్ మాఫియా పై కోరాడా ఝులిపించారు.తెలంగాణ బార్డర్ లో అధికారుల కళ్లు గప్పి నగరానికి వచ్చే పలు ట్రావెల్స్ బస్సులు రాష్ట్రానికి ట్యాక్స్ రూపంలో గండి కొడుతుండడంతో 10 బస్సులు సీజ్ చేసి సీజింగ్ యార్డ్ కు తరలించారు.నవంబర్ ట్రావెల్స్, సుగుణ ట్రావెల్స్, ఎస్ఆర్టీ ట్రావెల్స్, వినాయక ట్రావెల్స్, సాయి దుర్గా ట్రావెల్స్, ఈస్ట్ వెస్ట్ ట్రావెల్స్, అనంత ట్రావెల్స్ కు చెందిన బస్సులను సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా అధికారులు నిబంధనలను ఉల్లఘించి ప్రైవేట్ బస్సులను నడిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఐటి కారిడార్‌లో హెరాయిన్ విక్రయం

-ఇద్దరు అరెస్టు - 41 గ్రాముల హెరాయిన్ స్వాధీనం

**గచ్చిబౌలి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**
వెస్ట్ బెంగాల్‌లో తక్కువ ధరకు హెరాయిన్ తీసుకు వచ్చి నగరం లోని ఐటి కారిడార్‌లో విక్రయిం చేందుకు ప్రయతి ్నంచిన ఇద్దరి ని ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుం చి 41 గ్రాముల హెరాయిన్ ను స్వాదీ .నం చేసుకున్నా రు. శేరిలింగం పల్లి ఎక్సైజ్ పోలీసులు తెలిపి న వివరాల ప్రకారం... వెస్ట్ బెంగాళ్ రాష్ట్రం మల్దా జిల్లాకు చెందిన ఎస్‌కె.నసీముల్(27) బ్రతుకుదెరువు కోసం నగరానికి వలస వచ్చి నానక్ రాంగూడలో నివాసం ఉంటూ స్థానికంగా కూలి పనులు చేస్తున్నాడు. నగరంలో మదక ద్రవ్యాలకు డిమాండ్ ఎక్కువగా ఉందంటూ తన సొంత రాష్ట్రంలో ఉండే స్నేహితుడు ఎస్‌కె.అలియాల్(28)కు చెప్పాడు. దీంతో అలియాల్ వెస్ట్ బెంగా ల్‌లోని మాల్దా పరిధిలో 1500 రూపాయలకు గ్రాము చొప్పున హెరాయిన్‌ను కొనుగోలు చేసి నగరానికి తీసుకువచ్చాడు. నగరానికి తీసుకు వచ్చిన హెరాయిన్‌ను నసీముల్‌కు ఇచ్చి ఐటి కారిడార్ పరిధిలోని ఐటి ఉద్యోగులు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కూలీలకు గ్రాముకు 5వేల రూపాయల చొప్పున విక్రయించాలని పథకం వేశారు. కాగా విశ్వసనీయ సమాచారం అందుకున్న శంషాబాద్ ఎక్సైజ్ పోలీసు లు ఐటి కారిడార్‌లో హెరాయిన్ వి క్రయించేందుకు ప్రయత్నిస్తున్న నసీమూల్, అలియాల్‌లను సోమవారం అదుపులోకి తీసుకున్నారు. వీరిని తనిఖీ చేయగా, వీరి వద్ద నుంచి 41 గ్రాముల హెరాయిన్ లభించింది. దీంతో హెరాయిన్‌ను స్వాధీనం చేసుకున ్న శంషాబాద్ ఎక్సైజ్ పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్టు చేసి శేరి లింగంపల్లి ఎక్సై ్జ్ పోలీసులకు అప ్పగించారు. కేసు నమోదు చేసుకున్న శేరి లింగంపల్లి ఎక్సైజ్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.


సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో వైశ్య వికాస వేదిక ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న కాచం సత్యనారాయణ గుప్త తదితర సభ్యులు

## విద్యార్థులను అభినందించిన ఉపకులపతి



**అత్తాపూర్ ఫిబ్రవరి11,ప్రభాతవార్త :**
హిమాచల్ ప్రదేశ్, మనాలి లోని అటల్ బిహారీ వాజ్ పేయ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మోంటెనీరింగ్ అండ్ అలైడ్ స్పోర్ట్స్‌లో జరిగిన నేషనల్ సర్వీస్ స్కీమ్ నేషనల్ అడ్వెంచర్ క్యాంప్ 2024 లో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని ఎనిమిది కళాశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ అడ్వెంచర్ క్యాంప్ లో భాగంగా రాక్ క్లయింబింగ్, రివర్ క్రాసింగ్, ట్రెక్కింగ్ తదితర అంశాల్లో విద్యార్థులు తమ ప్రతిభ, సామర్థ్యాలను చాటారు. అందుకుగాను వారందరికీ ప్రతిభా పురస్కార పత్రాలని హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అందజేసింది. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు మంగళవారం రాజేంద్రనగర్ వ్యవసాయ వర్సిటీ పరిపాలన భవనంలో పిజె టీఏ ఏ యూ ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్యని కలిసి అభినందించారు. ఉపకులపతి విద్యార్థినీ, విద్యార్థులని అభినందించారు. విద్యతో పాటు క్రీడలలో కూడా విద్యార్థినీ, విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ వేణుగోపాల రెడ్డి, సైఫాబాద్ కాలేజ్ ఆఫ్ కమ్యూనిటీ సైన్స్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీచల్లా పాల్గొన్నారు.

# పార్కింగ్.. పరేషాన్

-నగరంలో నానాటికీ పెరుగుతున్న తిప్పలు..
-అస్తవ్యస్తంగా మారుతున్న ట్రాఫిక్ నిర్వహణ
-ఫ్లైఓవర్ల కింది ప్రాంతాన్ని వినియోగిస్తే ఫలితాలు




**హైదరాబాద్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**
మహానగరంలో ఎటు వెళ్లాలన్నా టెన్షన్.. ఏ సమయంలో అయినా నరకమే.. కారణం ట్రాఫిక్.. నగరంలో కోటికి దగ్గరవుతున్న వాహనాలతో పాటు ఇతర ప్రాంతాలనుంచి వచ్చిపోయే వాటికి అనుగుణంగా సౌకర్యాలు కల్పించకపోవడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. మినిమం స్పీడ్‌తో రోడ్డుపై వెళదామంటే ట్రాఫిక్ జామ్.. బండిని ఎక్కడైనా పార్కింగ్ చేయాలంటే స్థలం ఉండదు.. ఉంటే అడ్డగోలు పార్కింగ్ ఫీజులు.. కనీసం నడిచేందుకు కూడా ఫుట్‌పాత్‌లు కనిపించవు. ఇక ట్రాఫిక్ సిగ్నళ్లు కొన్ని ఎన్నెన్నో.. ఈ సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశాలు కూడా నిర్వహించారు.

నగరంలో నానాటికీ పెరిగిపోతున్న ట్రాఫిక్ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. అత్యున్నత స్థాయి అధికారులతో వరుస సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఉన్నతాధికారులు సైతం స్వయంగా రంగంలోకి దిగి క్షేత్రస్థాయిలో అధ్యయనాలు చేస్తున్నారు. రాజధానిలోని అనేక ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులకు పార్కింగ్ సమస్య ప్రధాన కారణంగా నిలుస్తోంది. దీన్ని పరిష్కరించడానికి మల్టీ లెవల్ పార్కింగ్‌లాట్స్ సహా అనేక అంశాలను పరిశీలిస్తున్నాయి. ఆర్థిక భారం, సమయాభావంతో కూడిన వీటికి ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటే ఊరట లభించనుంది. అలాంటి వాటిలో కీలకమైనవి ఫ్లైఓవర్ల కింది భాగంలో ఉన్న స్థలం మార్పిడి కీలకమైంది.

**పద్దెనిమిదేళ్ల క్రితమే జీవో...**
నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తడానికి నో పార్కింగ్స్‌లో వాహనాలు నిలుపడం కూడా ప్రధాన కారణమన్నది దాదాపు రెండు దశాబ్దాలుగా అధికారులు చెప్తున్న అంశమే. అనేక వాణిజ్య సముదాయాలు, దుకాణాలకు సరైన పార్కింగ్ వసతులు లేవు. ఉన్నవి సైతం కమర్షియల్ స్పేస్‌లుగా మారిపోతున్నాయి. దీంతో వాటికి వచ్చిన వినియోగదారులంతా రోడ్లపైనే తమ వాహనాలను ఆపుతున్నారు. ఫలితంగా ఆయా రోడ్లలో భారీ ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయి. ఈ విషయాన్ని గమనించిన మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ద్వారా 2008లో జీవో నెం.86 జారీ చేసింది. నగరంలోని వాణిజ్య సముదాయాలు, వ్యాపార సంస్థలకు పార్కింగ్ స్థలాలు ఎంతశాతం ఉండాలన్నది ఇందులో ఇందులో స్పష్టంగా పేర్కొన్నారు. సినిమా హాళ్లకు, మల్టీప్లెక్స్‌లకు మొత్తం విస్తీర్ణంలో 80 శాతం, వ్యాపార సముదాయాలు, హోటళ్లు, రెస్టారెంట్లు, సినిమా హాళ్ల తదితరాలకు 40 శాతం పార్కిం స్థలం తప్పనిసరిగా ఉండాలి. లేకుంటే చర్యలు తీసుకోవాలి.

**ఆ ప్రతిపాదన నేటిది కాదు...**
ఈ పార్కింగ్ సమస్య పరిష్కారానికి మల్టీ లెవల్ పార్కింగ్ లాట్స్ నిర్మాణం అంశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. దీంతో అధికారులు దీనిపై ప్రత్యేకంగా దృష్టి పెడుతున్నారు. అయితే ఇలాంటి ప్రతి పాదనలు నగరానికి కొత్త కాదు. ఇప్పటికే ఒకటి అందుబాటులో ఉండగా.. మరోటి నిర్మాణదశలో ఉంది. జీహెచ్ఎంసీ అధికారులు 2010 లోనే రోబో టెక్ పార్కింగ్ టవర్స్ నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నారు. సికింద్రాబాద్‌లోని పాస్‌పోర్ట్ కార్యాలయం, పాతబస్తీలోని ఖిల్వత్, కూకట్‌పల్లి, ప్యారడైజ్, ఎంజీ రోడ్, కోఠి, ఘాన్సీబజార్లో ఏడు నిర్మించాలని అధ్యయనం కూడా చేశారు. 30-40 గజాల స్థలంలోనే వివిధ అంతస్తుల్లో 40 కార్లు పార్కింగ్ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఓ విదేశీ సంస్థతో సంప్రదింపులు జరిపి, పీపీపీ పద్ధతిలో ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో రోబోటిక్ వ్యవస్థను అనుసంధానించాలని యోచించారు. అక్కడితో ఆ ఫైలు ఆటకెక్కేసింది.

ఇందిరాపార్కు టు ఆర్టీసీ క్రాస్ రోడ్డు ఫ్లైఓవర్ కింద ఖాళీ స్థలం చాలా ఉంది. దీంతో చాలా మంది కార్లను ఇలా పార్కు చేస్తున్నారు. దీని వల్ల ఈ ఏరియాకు వచ్చే వారికి కార్ పార్కింగ్ సమస్య తీరుతోంది.బషీర్‌బాగ్ ఫ్లైవర్ కింద సుందరీకరణ పేరుతో మొక్కలు నాటి ఇనుప ఫెన్సింగ్ వేశారు. దీంతో ఫ్లైఓవర్ కింద పార్కింగ్ సాధ్యంకాక వాహనదారులు ఇలా.. ఫ్లైఓవర్ కింద ఎడ్జ్‌లో నిలువుగా వాహనాలను పార్క్ చేసి వెళ్తున్నారు. ఇక కార్ల పార్కింగ్‌కు ఇక్కడ అవకాశమే లేదు. దాదాపు నగరంలోని చాలా ఫ్లైఓవర్ల వద్దా ఇదే పరిస్థితి ఉంది.

**ఫ్లైఓవర్ కింది ప్రదేశాలను వినియోగిస్తే..**
పార్కింగ్ సమస్యకు తక్షణ పరిష్కారంగా కొన్ని చర్యలు తీసుకోవాల్సిన అవసరం కనిపిస్తోంది ఫ్లైఓవర్ల కింద ఉన్న ప్రాంతాలను పార్కింగ్ ప్రాంతాలుగా మార్చాలన్నది ఇందులో కీలకమైంది. నగరంలో భారీగా అందుబాటులోకి వచ్చిన ఫ్లైఓవర్లలో అత్యధికం వాణిజ్య ప్రాంతాల్లో ఉన్నాయి. ప్రస్తుతం వీటి కింద ఉన్న ప్రాంతాన్ని పార్కులుగా, గార్డెన్లుగా సుందరీకరించారు. అయితే సుందరీకరణ కంటే మౌళిక వసతులు కీలకమని నిపుణులు చెప్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఫ్లైఓవర్ల కింద ఉన్న స్థలాలు ద్విచక్ర, తేలికపాటి వాహనాల పార్కింగ్స్ మారిస్తే ఉత్తమం అని సూచిస్తున్నారు. కొన్ని మార్పు చేర్పులతో, తక్కువ ఖర్చుతో వీటిని అందుబాటులోకి తీసుకురావచ్చని సూచిస్తున్నారు. నాయిని నర్సింహ్మరెడ్డి స్టీల్ బ్రిడ్జ్ కింది భాగం ఇలా ఉపయోగపడుతోంది. ఈ పార్కింగ్ ప్రాంతాలను ఉచితంగా అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం లేదు. నిర్ణీత మొత్తం రుసుము వసూలు చేసినా జీహెచ్ఎంసీకి ఆదాయం, కొందరికి జీవనాధారం అవుతుంది. పోలీ సులకు జరిమానాలు చెల్లించడం, భద్రత లేని ప్రాంతంలో వాహనం పెట్టడం కంటే ఇలా పార్కింగ్ రుసుము చెల్లించడానికే వాహన చోదకుడు మొగ్గు చూపుతాడని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. యదేచ్ఛగా సాగుతున్న రెన్యువల్... వాణిజ్య సముదాయాలు. సినిమా హాళ్లు, కేఫ్‌ల యజమానులకు ప్రతి ఏడాది జనవరి నుంచి డిసెంబరు వరకు పోలీసులు లైసెన్స్ జారీ చేసే విధానం గతంలో ఉండేది. సుదీర్ఘకాలం గ్యాప్ తర్వాత మళ్లీ ఈ విధానాన్ని పునరుద్ధరిస్తున్నారు. అయితే జీహెచ్ఎంసీ అధికారులు ఇచ్చే ట్రేడ్ లైసెన్సు కారీ, రెన్యువల్ ప్రక్రియలు నిరంతరాయంగా సాగుతూనే ఉన్నాయి. రెన్యువల్ చేసే సమయంలో ఈ అధికారులు వాటివల్ల ఏదైనా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయా? అనే కోణంలోనూ పరిశీలిస్తున్నారు.

## గచ్చిబౌలి ఐటి కారిడార్‌లో గ్రేటర్ కమిషనర్ ఇలంబర్తి పర్యటన

-త్రిపుల్‌ఐటి జంక్షన్ ఫ్లైఓవర్ నిర్మాణంపై అధికారులతో సమీక్ష


అధికారులతో కలిసి ఐటి కారిడార్‌లో పర్యటిస్తున్న గ్రేటర్ కమీషనర్ ఇలంబర్తి

**గచ్చిబౌలి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**
గచ్చిబౌలి ఐటి కారిడార్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం బల్దియా కమీషనర్ ఇలంబర్తి, హెచ్ఎండిఏ కమీషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌లు మంగళవారం పర్యటించారు. శేరిలింగంపలి ్ల వెస్ట్‌జోన్ పరిధిలోని గచ్చిబౌలి ఐటి కారిడార్‌లో కొనసాగుతున్న రహదారుల విస్తరణ, సుందరీకరణ పనులను వివిధ విభాగాల అధికారులతో కలిసి పరిశీలించారు. ఐటి కారిడార్ పరిధిలోని త్రిపుల్‌ఐటి జంక్షన్, గచ్చిబౌలి జంక్షన్, రాడిసన్ జంక్షన్ల వద్ద చేపడుతున్న రహదారుల విస ్తరణతో పాటు సుందరీకరణ పనులను పరిశీలించారు. హెచ్ సిటీ పథకంలో భాగంగా గచ్చిబౌలి త్రిపుల్‌ఐటి జంక్షన్ వద్ద నూతనంగా చేపట ్టనున్న ఫ్లైఓవర్ నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలను ప్రాజెక్టు విభాగం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా శేరిలింగంపలి ్ల జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి ఐటి కారిడార్ పరిధిలోని జంక్షన్ల అభివ ృద్ధి కోసం చేపడుతున ్న పనుల వివరాలను గ్రేటర్ కమీషనర్‌కు వివరించారు. అనంతరం గ్రేటర్ కమీషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ ఐటి కారిడార్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఉన్న జంక్షన్ల సుందరీకరణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని ద ృష్టిలో ఉంచుకొని అందుకు అనుగుణంగా జంక్షన్లను అభివ ృద్ధి చేయాలని, ట్రాఫిక్ రద్దీ లేకుండా వాహనాలు సులువుగా ముందుకు సాగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. విస్తరణ పనుల సందర్భంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా, వాహనదారులకు అసౌకర్యం లేకుండా పనులు చేపట్టాలని సూచించారు. త్రిపుల్ ఐటి జంక్షన్‌లో హెచ్ సిటీ పథకంలో భాగంగా నూతనంగా చేపట్టనున్న ఫ్లైఓవర్ నిర్మాణం, అండర్‌పాస్ నిర్మాణం కోసం ఆస్తుల సేకరణ, ట్రాఫిక్ మళ్లింపు తదితర అంశాలపై ప్రాజెక్టు విభాగం అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ, అంతర్జాతీయ ఐటి సంస్థలు ఉన్న గచ్చిబౌలి ఐటి కారిడార్‌లో ట్రాఫిక్ ఇబ ్బందులు లేకుండా జంక్షన్ల విస్తరణ, సుందరీకరణ చేపట్టాలని, వాహనదారులకు భవిష్యత్తులో ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా చూడాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిపి జోయల్ డేవిస్, ప్రాజెక్టు సిఈ భాస్కర్‌రెడ్డి, శేరిలింగంపల్లి జోనల్ కమీ షనర్ ఉపేందర్‌రెడ్డితో పాటు పలు విభాగాల అధి కారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అసైన్డ్ భూముల్లో వెలిసిన అక్రమ నిర్మాణాలు కూల్చివేత..

-పరంపరంగా కొనసాగుతున్న కూల్చివేతలు..



కూల్చివేసిన అక్రమ కట్టడాలు

**నిజాంపేట్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సర్వే 334 అసైన్డ్ భూములలో వెలిసిన అక్రమ నిర్మాణాలపై బాచుపల్లి మండల రెవెన్యూ అధికారులు ఉక్కు పాదం మోపుతున్నారు. అసైన్డ్ భూముల్లో వెలిసిన అక్రమ నిర్మాణాలపై వస్తున్న ఫిర్యాదులతోపాటు, నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న నిర్మాణాలపై మండల తాసీల్దార్ పూల్ సింగ్ నేతృత్వంలో బాచుపల్లి పోలీసుల బందోబస్తు ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా వివిధ ప్రాంతాల్లో వెలసిన అక్రమ నిర్మాణాలు కూల్చి వేస్తున్నారు. అసైన్డ్ భూములను దర్జాగా కబ్జాలు చేసి ప్రస్తుతం నిర్మాణాలు చేస్తూ అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. దీనికి తోడు ప్రభుత్వ నిబంధనలు పక్కనపెట్టి దర్జాగా కబ్జాలు చేసి కోట్ల విలువైన ప్రజా ఆస్తులు పూర్తిగా ఆక్రమించడంతో, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గత నాలుగు రోజుల నుండి అసైన్డ్ భూముల్లో వెలిసిన అక్రమ నిర్మాణాల కూల్చివేతలు చేస్తున్నారు. మంగళవారం ఐదు కమర్షియల్ షెడ్లతోపాటు మరో ఐదు బేస్మెంట్లను కూల్చి వేసినట్లు అధికారులు తెలిపారు. అసైన్డ్ భూముల్లో అక్రమంగా కబ్జాలు గాని, ఇతర నిర్మాణాలు చేపడితే చట్టారీత్యా చర్యలు తప్పవని తాసిల్దార్ హెచ్చరికలు జారీ చేశారు.

## విద్యుత్ స్తంభాలకు మరమత్తులు



విద్యుత్ స్తంభాల మరమ్మత్తు చేపట్టిన విద్యుత్ అధికారులు

**దుద్యాల్,ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని హస్నాబాద్ శివారులో విద్యుత్ స్తంభాల మరమ్మత్తు పనులు మంగళవారం చేపట్టారు. గ్రామ లైన్మెన్ వెంకట్ రాములు ఆధ్వర్యంలో శిథిలావస్థకు చేరిన వ్యవసాయ ప్రధాన లైన్ కు సంబంధించి విద్యుత్ స్తంబాలు విరిగిపోవడంతో వాటికి మరమత్తు చేశారు. వ్యవసాయ పంటలకు అందించే విద్యుత్ లైన్ కావడంతో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకొని మరమ్మత్తులు చేసినట్టు తెలిపారు.

## సంతాప సభకు హాజరైన ఎమ్మెల్యే



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శంకర్, కాంగ్రెస్ నాయకులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త,(ఫిబ్రవరి 11 :** షాద్‌నగర్ పట్టణంలోని క్రిస్టియన్ కాలనీకి చెందిన రిటైర్డ్ నర్సింగ్ సూపరింటెండెంట్ ఎస్‌డాఇ హెలెన్ రూత్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె సంతాప సభ మంగళవారం క్రిస్టియన్ కాలనీలోని ఎంబి చర్చిలో నిర్వహించారు. ఈ సంతాప సభకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో పాటు స్థానిక నాయకులు అగ్గనూరు విశ్వం, సర్వర్ పాష, కొంకళ్ల చెన్నయ్య, చెంది తిరుపతి రెడ్డి, దంగు శ్రీనివాస్ యాదవ్, ఖదీర్ తదితరులు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైద్య సేవలో ఆమె చేసిన సేవలను కొనియాడారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, నాయకులు నటరాజన్, సుధీర్, శ్రీనివాస్ రెడ్డిలు సంతాప సభలో పాల్గొని నివాళులర్పించారు.

## పూజారి మీద దాడి చేయడం దుర్మార్గం
### మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు



అర్చకుడు రంగరాజన్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, ఫిబ్రవరి 11 :** చిల్కూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకుడు రంగరాజన్‌ను టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు కలుసుకొని పరామర్శించారు. ఎంతో నియమ నిష్టలు కలిగిన బ్రాహ్మణులను సమాజం దేవుళ్లుగా భావిస్తారని, బ్రాహ్మణులు అంటే అక్షర కాలుష్య నివారకులని, అలాంటి పవిత్ర వృత్తి కలిగిన బ్రాహ్మణులపై దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని బక్కని నర్సింహులు అన్నారు. శ్రీరాముడు ప్రపంచానికి ఆదర్శమని, అలాంటి రాముడి పేరు చెప్పుకొని దాడి చేయడం క్షమించరాని నేరమని అన్నారు.

## రైల్వే బ్రిడ్జిని పరిశీలించిన బిజెపి నేతలు



మేడ్చల్‌లోని రైల్వే బ్రిడ్జిని పరిశీలిస్తున్న బిజెపి నాయకులు

**మేడ్చల్, ఫిబ్రవరి 11. ప్రభాతవార్త :** మేడ్చల్ బిజెపి నాయకులు స్థానిక రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులను మున్సిపల్ బిజెపి నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా మేడ్చల్ పట్టణంలోని రామలింగేశ్వర స్వామి జాతర, శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయానికి తరలివెళ్లే భక్తులకు రైల్వే బ్రిడ్జి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు విక్రంరెడ్డి, మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షురాలు శైలజా హరినాథ్‌లు కాంట్రాక్టర్‌తో మాట్లాడారు. శివరాత్రి పండుగకు రామలింగేశ్వర స్వామి ఆలయానికి వహనాలు, భక్తులు వేళ్లే విధంగా సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కిషన్ రావు, మాజీ సర్పంచ్ మురళీధర్ గుప్త, నాయకులు సుధాకర్‌రెడ్డి, జగన్ గౌడ్, వంశీ విజయ్, శ్రీకాంత్, శ్రీనివాస్ గౌడ్, ప్రేందాస్, అర్జున్, నర్సింగ్ రావు, నరేందర్, వంశీరెడ్డి, రాజు,లక్ష్మణ్, ఈశ్వర్,మహేష్, విశ్వజిత్,సాయి,అర్జున్ పాల్గొన్నారు.

## ఇసుక ఫిల్టర్ స్థావరాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి
### రూ.6 కోట్ల విలువగల ప్రాపర్టీ సీజ్.. పోలీసుల అదుపులో 32 మంది

**సంగారెడ్డి బ్యూరో ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** సంగారెడ్డి మండలం ఇస్మా యిల్‌ఖాన్‌పేట్,బ్యాతోల్ గ్రామశివారులలో నిర్వహిస్తున్న అక్రమ ఇసుక ఫిల్టర్ లపై మంగళవారం జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి రూ. 6 కోట్ల విలువగల ప్రాపర్టీని సీజ్‌చేసి 2 మంది వ్యక్తులను అదుపులోకి తీసు కున్నామని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. కొంత మంది ఆక్రమా ర్కులు ఇసుక ఫిల్టర్ స్థావరాలను ఏర్పాటు చేసుకొని, భూసారాన్ని తగ్గించే విధంగా మట్టిని తవ్వి, అందులోంచి ఇసుకను వడకడుతూ అక్రమ ఇసుక దందాలకు పాల్పడుతున్నారని, జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు, స్పెషల్ పార్టీ టీమ్స్ రెండు బృందాలుగా ఏర్పడి ఇస్మాయిల్ ఖాన్ పేట్, బ్యాతోల్ గ్రామ శివారులో గల ఇసుక ఫిల్టర్ స్థావరాలపై దాడులు నిర్వహించడం జరిగిందని అన్నారు.

ఈ దాడులలో ఇస్మాయిల్ ఖాన్ పేట్ గ్రామ శివారు లో గల ఇసుక ఫిల్టర్ వద్ద 3ఇటాచీలు, 2 జేసీబీలు, 5 ట్రాక్టర్, ట్రాలీ, 10ట్రాక్టర్ ఇంజన్స్, బ్యాతోల్ గ్రామ శివారులో గల ఇసుక ఫిల్టర్ వద్ద 3ఇటాచీలను, సీజ్ చేయడంతో పాటు మొత్తం 32 మందిని అదుపులోకి తీసుకొని తదుపరి విచారణ కొరకు సంగారెడ్డి రూరల్ పోలీసు స్టేషన్ కు తరలించడం జరిగిందన్నారు. జిల్లాలో ఎవరైనా అక్రమ ఇసుక ఫిల్టర్ స్థావరాలను ఏర్పాటు చేసినట్లు తెలిస్తే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

# న్యాయం కోసం పట్టు బిగించిన బాధితులు

**ఇంటి నిర్మాణానికి అనుమతి ఇవ్వని పంచాయతీ కార్యదర్శి**
**స్థానిక ఎన్నికలపై "రెడ్‌హిల్స్" ఎఫెక్ట్..!**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, ఫిబ్రవరి 11 :** అన్న చెప్పిండు ఆ భూమిలోకి వెళ్లకు.. ముందే చెబుతున్నాం ఇందులో అన్న ఇన్వాల్వ్ అయ్యాడు. భూమి ఇష్యూలో వెళ్లే మీ ఇష్టం.. ఆ తర్వాత ఏం జరిగినా నాకు సంబంధం లేదంటూ చౌదరిగూడ మండలానికి చెందిన ఓ నేత హుకూం ఇది. 12 ఏళ్ల క్రితం గ్రామ పంచాయతీ లేఅవుట్ ద్వారా వెంచర్ చేసి 157 ప్లాట్లను విక్రయించిన వ్యవహారంలో ఎంతో నిరుపేదలు, రైతులు, తమ పిల్లల భవిష్యత్తు కోసం ప్లాట్లను కొనుగోలు చేశారు. సరిగ్గా 12 ఏళ్ల తర్వాత ఇళ్ల స్థలాల హద్దులను ధ్వంసం చేసి. దౌర్జన్యంతో రౌడీయిజం ప్రదర్శించి అలజడి సృష్టించిన సంఘటన గురించి ప్రజలకు విధితమే. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం చౌదరిగూడ మండలం లాల్‌పహాడ్ చౌరస్తాలో ఏర్పాటైన రెడ్ హెల్స్ వెంచర్ వ్యవహారం కీలక మలుపు తిరుగుతోంది. బాధితులకు న్యాయం చేయకుండా అందరూ వేడుక చూస్తున్నారు. భూమికి సంబంధించిన వాస్తవాలు తెలిశాక కూడా కాలయాపన చేస్తున్న అధికారులు ఓ వైపు, తన ఇంటి స్థలంలో బోరు వేసుకుందామంటే వెంటనే వాలిపోయే పోలీసులు మరోవైపు. ఇకరాజకీయ నాయకుల బెదిరింపులు, అదిరింపులు కొన సాగుతున్నాయి. ఇటీవల ఓ బీజేపీ నాయకుడు రంగ ప్రవేశం చేసి ప్లాట్ కొనుగోలు చేసిన అమాయకుపై జులుం, జబర్దస్తీ, రౌడీయిజం ప్రదర్శించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి కూడా విధితమే. అయితే ఇంటిస్థలాల బాధితులకు బీజేపీ అండగా ఉంటుందని, ఆ తర్వాత మరో నాయకుడు స్పష్టం చేయడంతో బాధితులు శాంతించారు. ఇటీవల మరో అంశం తెరమీదకు వచ్చిన సందర్భాన్ని ప్రస్తావిస్తే బాధితులలో నేతృత్తవం వహిస్తున్న ఓ వ్యక్తిని సదరు చౌదరిగూడ మండల నాయకుడు పిలిచి కారులో కూర్చోబెట్టుకొని హెచ్చరిక చేశాడు. ఈ ఇండ్ల స్థలాల విషయంలో అన్న ఇన్వాల్వ్ అయ్యాడు... ఇవన్నీ బాధితులను అగాథంలోకి తోశాయి. చౌదరిగూడ మండలం లాల్‌పహాడ్ చౌరస్తాలో కంకల్ రోడ్డుకు ఎడమవైపున గత 12 ఏళ్ల క్రితం 2013లో సర్వే నెం.86లో రెడ్ హిల్స్ రియల్ వెంచర్‌ను మహ్మద్ అబ్దుల్ హాజీ, కోనేరు శ్రీనివాస్, బంగారు వెంకటయ్య, కోనేరు బాలాజీ తదితరులు మొత్తం 5 ఎకరాల 24 గుంటల భూమిలో వెంచర్ ఏర్పాటు చేశారు. ఇందులో ప్రభుత్వానికి నాలా అనుమతితో 775 గజాల స్థలాన్ని గ్రామ పంచాయతీకి కూడా రిజిస్ట్రేషన్ చేశారు. అన్ని ప్లాట్లు 120 గజాల చొప్పున 157ప్లాట్లు ఏర్పాటు చేసి వందకు పైగా ప్లాట్లను విక్రయించారు. 2013 తర్వాత అత్యధిక ప్లాట్లను



లాల్‌పహాడ్‌లో ఏర్పాటైన వెంచర్

విక్రయించారు. చౌదరిగూడ చుట్టుపక్కల గ్రామాలైన ఇంద్రానగర్, గట్టుపల్లి, చౌదరిగూడ, రాపోల్, పద్మారం, జిల్లేడ్, తుమ్మలపల్లి, లచ్చంపేట, ఎల్కగూడెం, తుర్క ఎన్కెపల్లి, కంకల్, అంతారం తదితర గ్రామాలకు చెందిన ఎందరో రైతులు నిరుపేదలు, మధ్యతరగతి ప్రజలు ఇళ్ల స్థలాలను నిబంధనల ప్రకారం కొనుగోలు చేశారు. విధ్వంసం సృష్టించడంతో వెలుగులోకిసర్వే నెంబర్ 86లో గల రెడనహిల్స్ వెంచర్‌లో 12 ఏళ్ల క్రితం ఏర్పాటైన వెంచర్ ప్లాట్ల హద్దు రాళ్లను డోజర్ యంత్రం ద్వారా తొలగించారు. భూమిని రాత్రికి రాత్రే చదును చేశారు. ఉమ్మడి మండల నాయకుడు నేతృత్వంలో మరి కొంతమంది పెద్ద యాదయ్య, సూరారం రాములు, సూరారం మల్లేష్, సూరారం నర్సింహులు, సూరారం చంద్రయ్య, సూరారం రవి, మరో 50 మంది వరకు రాత్రి సమయంలో వెంచర్‌లోకి ప్రవేశించి ప్లాట్ల సరిహద్దులను విధ్వంసం చేశారు. అదేవిధంగా సదరు పార్టీ నాయకుడు ప్లాటు కొనుగోలు చేసిన అమాయకులపై జులూం ప్రదర్శించారు. దీనికి సంబంధించిన వీడియోలు కూడా వైరల్ అయిన సంఘటన విధితమే. అయితే ఈ ఘటనపై బాధితులు చౌదరిగూడ పోలీస్ స్టేషన్‌లో గతంలో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు చౌదరిగూడ ఎస్ఐ విజయ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కొంతమందిపై 329(3), 324(4) రెడ్ విత్ 3(5) బిఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. భూమికి సంబంధించిన ఈ వివాదంలో రంగప్రవేశం చేసి బెదిరింపులకు పాల్పడుతున్నారని, నిబంధనల ప్రకారం వీరివద్ద ఎలాంటి డాక్యుమెంట్ రికార్డు లేదని, కోర్టుకు వెళ్లినా కూడా ప్రయోజనం లభించదని, అందుకే దౌర్జన్యం చేస్తున్నారంటూ బాధితులు పేర్కొంటున్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**సిద్దిపేట అర్బన్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ అఫీస్ సమీపంలోని బురుజు రోడ్డులో గల సురభి మల్టిస్పెషాలిటి ఆసుపత్రిలో మంగళవారం ఉచిత ఫైబ్రోస్కాన్ ఉచిత వైద్య శిబిరం(లివర్ స్కాన్) డాక్టర్ శివరామాచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 200 మందికి పైగా రూ.5 వేల విలువ చేసే లివర్ స్కాన్ పరీక్షలు నిర్వహించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డాక్టర్ అయితా శివ వివరించారు. ఉచిత వైద్య శిబిరాలు పేదలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. ఉచిత వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో టెక్నీషియన్ ప్రవీణ్‌కుమార్, ఆసుపత్రి సిబ్బంది మహేందర్, కమలాకర్, మల్లేశం, సంపత్, రేఖ,అసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సేవ చేయడమే క్లబ్ లక్ష్యం

**సిద్దిపేట అర్బన్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** అలయన్స్ క్లబ్ సిద్దిపేట స్నేహ క్లబ్ అధ్యక్షులు పోకల సూర్యనారాయణ ఆధ్వర్యంలో సభ్యులు చోల్లేటి నాగభూషణం దంపతుల సహకారంతో మేడిపల్లి గ్రామానికి చెందిన నిరుపేద వధువుకు మంగళవారం పుస్తెమట్టెలు, పెళ్లీ చీర, పసుపు, కుంకుమ, గాజులు, బియ్యం అందించారు. పేదలకు సేవ చేయడంలో అలయన్స్ క్లబ్ ఎల్లప్పుడు ముందుంటుందని ఇంటర్నేషనల్ కమిటీ ఛైర్మన్ అత్మ రాములు అన్నారు. కార్యక్రమంలో చెల్లెటి నాగభూషణం, వైస్ గవర్నర్ సోమశివకుమార్, డైమండల్ క్లబ్ అధ్యక్షులు కాచం చంద్రమౌళి, బాలచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## మాయమాటలతో పబ్బం గడుపుతున్న ప్రభుత్వం

**జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త):** ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మాయమాటలతో కాంగ్రెస్ ప్రభుత్వం పబ్బం గడుపుతుం దని జగదేవ్‌పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచారం కనకయ్య అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ చెప్పిన మాయమాటలను ప్రజలు నమ్మి ఓట్లు వేశారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గోస పడుతున్నారని అన్నారు. 420 రోజుల పాలనలో 410 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, రైతు వ్యతిరేక పాలనకు ఇదే నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేశామని చెబుతున్నప్పటికీ ఇప్పటి వరకు 50 శాతం రైతులకు కూడా చేయలేదన్నారు. రైతు భరోసా ఇప్పటి వరకు ఇవ్వకుండా రైతులను మోసం చేసిందన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ

**జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త):** ప్రజలు సైబర్ మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని జగదేవ్‌పూర్ ఎస్ఐ చంద్రమోహన్ అన్నారు. మండల పరిధిలోని తీగుల్‌నర్సాపూర్ సమీపంలో వెలసిన కొండపోచమ్మ ఆలయం వద్ద పోలీసు కళాబృందంచే కనువిప్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ చంద్రమోహన్ పాల్గొని మాట్లాడుతూ దైవ దర్శ నానికి వచ్చే భక్తులు జాగ్రత్తగా ఉండాలని, చైన్ స్నాచింగ్, పిక్ ప్యాకెటింగ్ జరిగే అవకాశం ఉంటుందని, గుర్తుతెలియని వ్యక్తుల మాటలు నమ్మవద్దని అన్నారు. ప్రశాంతంగా అమ్మవారిని దర్శించుకొని గమ్యస్థానాలకు చేరుకోవా లని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడుపవద్దన్నారు. కనువిప్పు కార్యక్రమం ద్వారా మూఢనమ్మకాలపై పోలీసు కళాబృందం ప్రజలకు అవ గాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు శ్యాంసుందర్, కనకయ్య, హరిప్రసాద్, ప్రకాష్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు వాడితే జరిమానాలు

**నర్సాపూర్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు వాడితే జరిమానాలు విధించడం జరుగుతుందని నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్ రామకృష్ణారావు అన్నారు. మంగళవారం నర్సాపూర్‌లో దుకాణాలను ప్లాస్టిక్ వాడంకపై మున్సిపల్ సిబ్బంది తనిఖీ చేశారు. ౧ ఏక వినియోగ ప్లాస్టిక్ లను వినియోగించుట పూర్తిగా నిషేధించడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని వ్యాపారస్తులకు మున్సిపల్ సిబ్బంది తెలియజేయడం జరిగింది. ఈ ప్లాస్టిక్ ను అమ్మడం గానీ వాడడం గానీ చేసిన వారిపై 2000 నుండి 10000 వేల వరకు జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్ , సానిటరీ ఇన్స్పెక్టర్ సల్ల మురళి, వార్డ్ అధికారులు ఉదయ్ కుమార్, రాములు, జవాన్, జేమ్స్,ఎల్లంలు తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్జీఓ ఆధ్వర్యంలో టిపిఎస్సిఎఫ్ మండల కమిటీ ఎన్నిక



నూతనంగా ఎన్నికైన టీసీఎస్సిఎఫ్ దుద్యాల్ మండల కమిటీ.

**దుద్యాల్,ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** టీఎన్జీవో ఆధ్వర్యంలో దుద్యాల్ మండల టిపిఎస్సిఎఫ్ మండల కమిటీని మండలంలోని పంచాయతీ కార్యదర్శుల సమక్షంలో ఎ న్నుకున్నారు. పంచాయతీ కార్యదర్శుల ఐక్యతను చాటుకోవడానికి టిపిఎస్సిఎఫ్‌కమిటీని ఎ న్నుకోవడం జరిగిందని, పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారం కోసం కమిటీ పని చేస్తుందన్నారు. దుద్యాల మండల కేంద్రానికి పంచాయతీ కార్యదర్శి అయిన సత్యనారాయణ ను మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా రాధ, మోహన్, ప్రధాన కార్యదర్శిగా ఆనందం, జాయింట్ సెక్రటరీలుగా కృష్ణ గౌడ్, రమేష్ రాథోడ్, ట్రెజరరీలుగా కిషన్, అరుణ జ్యోతి, ఇసి మెంబర్స్ గా రాధిక, సూర్యప్రకాష్, మిగితా కార్యదర్శులు సభ్యులుగా ఎన్నుకున్నారు.

## రిజర్వేషన్‌ల పెంపుతో బిసిలకు ప్రాధాన్యం

**చౌటకూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనెకబడిన తరగతులు (బీసీ)లకు రిజర్వేషన్ల పెంపుతో పుల్‌కల్, చౌటకూరు మండలాల్లో మరింత ప్రధాన్యాత పెరుగునంది. చట్టపరంగా రిజర్వేషన్లు పెంచడానికి అవకాశం లేకపోయిన్పటికి అధికార కాంగ్రెస్ 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామంటూ ప్రకటించడంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తల్లో ఆశలు చిగురిస్తున్నాయి. బీసీలకు రిజర్వేషన్లు అమలు చేస్తామంటూ ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజేపిలు సంసిద్దత వ్యక్తం చేయలేకపోయిన్పటికీ ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు కూడా పోటీ చేసేందుకు అవకాశం లభిస్తుందని ఆశిస్తున్నారు.

రాష్ట్రంలో బిసిల జనాభా అత్యధిక శాతం ఉన్నట్లు కుల గణన ద్వార తేలడంతో రానున్న సర్పంచ్, ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికల్లో బీసీలకు అత్యధికులు పోటీకి సిద్దమవు తున్నారు. 2019లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పుల్‌కల్ మండలంలోని 34 గ్రామ పంచాయితీలకు బిసి-7, ఎస్సీ-7, ఎస్టీ-5, ఒపెన్ కేటగరికి-15 స్థానాలు రిజర్వు అయ్యాయి. కాగా 15 ఎంపిటిసి స్థానాలకు బిసి-3, ఎస్సీ-3, ఒపెన్ కేటగిరికి-8 స్థానాలను కేటాయించగా జడ్పీటిసి స్థానం ఓసి మహిళకు రిజర్వు చేశారు. తాజాగా ఆయా పార్టీలు బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు అమలు జరిపితే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిల ప్రతినిధ్యం భారీగా పెరిగే అవకాశాలు ఉంటాయి. బిసిలకు రిజర్వేషన్ల పెంపుదలతో ఇతర కేటగిరీలకు చెంఇన నాయకుల తలరాతలు తారుమారు కానున్నాయి. ఏపేదళ్ల పాటు రిజర్వేషన్‌లు యదావిధిగా ఉంటాయని గతంలో ప్రకటించినా మళ్లి తాము పోటీ చేయవచ్చునుకున్న నాయకుల ఆశలు అడియాశాలు కానున్నాయి.

**జడ్పీటిసి స్థానం చౌటకూరు...**

చౌటకూరు మండలంగా అవతరించడంతో జడ్పీటిసి స్థానం కొత్తగా ఏర్పడి నట్లయింది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో చౌటకూరు జడ్పీటిసి స్థానా నికి ఎన్నికలు జరుగనున్నాయి. మండలంలో 15 గ్రామ పంచాయితీలు, 6 ఎంపిటిసి స్థానలతో పాటు జడ్పీటిసి స్థానానికి తొలిమారు కొత్త మండలంలో ఎన్నికలు జరుపుతారు. ఆయా పార్టీల నుంచి నాయకులు పోటీ చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. రిజర్వేషన్‌లు తేలాల్సి ఉండటంతో ఏ స్థానం ఎవరికి రిజర్వు అవుతుందో అని ఆశావాహులు సందిగ్దంలో ఉన్నట్లు ప్రచారం సాగుతోంది.

# పల్లెల్లో ఇంటింటికీ ఇంటర్‌నెట్




హాజీపల్లి గ్రామంలో పర్యటిస్తున్న కేంద్ర బృందం సభ్యులు

## హాజీపల్లి గ్రామంలో ఇంటర్‌నెట్ సేవలు ప్రారంభం

షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఫిబ్రవరి 11 : రాష్ట్రంలోని పల్లెల్లో ఇంటర్‌నెట్ విప్లవం కోసం ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. రూ.300 కే ఇంటింటికీ ఇంటర్‌నెట్ కనెక్షన్ ఇవ్వాలని నిర్ణయించింది. రాష్ట్రంలోని లక్షల ఇళ్లకు దశల వారీగా ప్రభుత్వం ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించనుంది. ఇది వైఫై కనెక్షన్ లాంటిది. ఈ కనెక్షన్ తీసుకుంటే వర్చువల్ నెట్‌వర్క్‌తో పాటు టెలిఫోన్, పలు తెలుగు ఓటీటీలను గ్రామీణ ప్రజలు తిలకించవచ్చు. మొదటి విడతలో భాగంగా పెద్దపల్లి, నారాయణ పేట, సంగారెడ్డి జిల్లాలోని 2096 పంచాయతీల్లో అమలు చేస్తున్నారు. అదేవిధంగా హాజీపల్లి గ్రామంలో కూడా సేవలు ప్రారంభం కానున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం హాజీపల్లి గ్రామాన్ని వరల్డ్ బ్యాక్ బృందం సందర్శించింఇ. ఇందులో కింబర్లీ జాన్స్, సీవ్ సంజ్ ఎంజి, ఇస్రా మెహతా, అరుణ్ శర్మ, టీ ఫైబర్ వేణు ప్రసాద్‌లు పాల్గొన్నారు. జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, ఎంపీడీవో బన్సీలాల్, మండల పంచాయతీ అధికారి హనుమంత్ రెడ్డి తదితరులు ఉన్నారు. వరల్డ్ బ్యాక్ బృందానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు సుదర్శన్ తదితరులు స్వాగతం పలికారు. కేంద్ర ప్రభుత్వం భారత్ నెట్ పేరుతో పథకాన్ని ప్రారంభించిందని, ఇందులో భాగంగా తెలంగాణకు రూ.2,500 కోట్లను కేటాయించిందని తెలిపారు.

టీవీనే కంప్యూటర్‌గా రూ.300 కే ప్రతి ఇంటికి ఇంటర్‌నెట్ కనెక్షన్ ఇవ్వాలని నిర్ణయించారు. ఈ కనెక్షన్ తీసుకుంటే టీవీని కంప్యూటర్‌గా వాడుకోవచ్చు. 20 ఎంబీబీఎస్ స్పీడ్‌తో కనెక్షన్ ఇవ్వనున్నారు. ఈ కనెక్షన్ ద్వారా చెల్లింపులు కూడా చేసుకోవచ్చు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు హైస్పీడ్ బ్రాడ్ బాండ్ అనుసంధానంతో పాటు డిజిటల్ సేవలు అందించడమే టీ ఫైబర్ లక్ష్యమని టీ ఫైబర్ సంస్థ ఎంపడీ వేణు ప్రసాద్ తెలిపారు. ఈ ప్రాజెక్టు తొలి దశలో 30వేల ప్రభుత్వ సంస్థలను అనుసంధానించేందుకు ప్రణాళికలు చేశామన్నారు.

## నిండుకుండలా రంగనాయకసాగర్ కాలువ
### పరవశించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

**చిన్నకోడూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** మండలంలోని సలేంద్రీ గ్రామ శివారులో రంగనాయకసాగర్ కాల్వ నిండుకుండలా గోదావరి జలాల తో ప్రవహిస్తుండడంతో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు మంగళవారం పరిశీలించి పరవశించిపోయారు. రాష్ట్రం ఏర్పడక ముందు ఈ ప్రాంతంలో చుక్క నీరు లేదన్నారు. ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత ప్రాజెక్టులు నిర్మించుకోవడంతో ఈ ప్రాంతంలో గోదావరి జలాలు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా పారుతుండడంతో ఆయన సంతోషం వ్యక్తం చేశారు. మండుటెండల్లోనూ రంగనాయక సాగర్ ద్వారా పంటలకు కాల్వల ద్వారా సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. అంతకుముందు మండల పరిధిలోని అల్లీపూర్‌లో బిఆర్ఎస్ యువజన నాయకులు కామ శ్రీనివాస్ చెల్లెలు వివాహం సందర్భంగా పలు కుటుంబాలను సందర్శించి నూతన వధువరులను ఆయన ఆశీర్వాదించారు. ఆయన వెంట పార్టీ నాయకులు వేలేటి రాధాకృష్ణశర్మ, కాముని శ్రీనివాస్, కీసర పాపయ్య, ములకల కనకరాజు, కాముని ఉమేష్‌చంద్ర, కొండం రవీందర్‌రెడ్డి, కాల్వ ఎల్లయ్య, జంగిటి శ్రీనివాస్, ఆవుదుర్తి మహేందర్, సింగిరెడ్డి వినయ్‌రెడ్డి, కొత్త శంకర్, మెట్టుపల్లి,సలేంద్రి రైతులు తదితరులు పాల్గొన్నారు. ఆయన మెట్టుపల్లిలో సన్‌ఫ్లవర్ పంటను పరిశీలించి రైతులతో ముచ్చటించారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**మిరుదొడ్డి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహిం చారు. హెచ్‌ఎంగా దార అవంతిక, డిఈవోగా అరె నారాయణరావు, ఎంఈవో గా ప్రదీప్, ఎస్‌ఓగా అభిలాష్, ఉపాధ్యాయులుగా పూజ, శృతి, దేవి, అశిత్ర, క్రీతిక, హారిక, విజయ,ప్రీతి, అలకనంద, సాత్విక్, మల్లికార్జున్, హర్షిత్, ప్రశాంత్, విఘ్నేష్, శ్రీహర్ష, భానుప్రసాద్, రామ్‌చరణ్, అశ్విత్, యశ్వంత్ తదితరులు వ్యవహారించారు. కార్యక్రమాన్ని మండల విద్యాధి కారి ప్రవీణ్‌బాబు సందర్శించి సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పద్మావతి, ఉపాధ్యాయులు రమేష్, శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, శ్రీదేవి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి : ఎఎస్ఐ

**అక్కన్నపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** జీవితంలో విద్యార్థి దిశ చాలా ముఖ్యమైనదని,విద్యార్థులు చెడువ్యసనాలకు దూరంగా ఉండాలని అక్కన్న పేట ఏఎస్ఐ రాంమూర్తి అన్నారు.మంగళవారం మండలంలోని మల్లంపల్లి గ్రామంలోగల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు షీటీమ్ ఆధ్వర్యంలో చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఏఎస్ఐ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని లక్ష్య సాధనకు ప్రయత్నాలు చేయాలన్నారు.మనిషి జీవితంలో విద్యార్థి దిశ ముఖ్యమైనదని,ఈ సమయంలో చదువుకు సమయం కేటాయిస్తే భవిష్యత్తులో బాగుపడతారని లేదంటే జీవితాంతం ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగా, షీటీమ్ బృంధం సదయ్య,ప్రశాంతి,కృష్ణతో పాటు తదితరులు ఉన్నారు.

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేద్దాం

**కొమురవెల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నిక ల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడానికి ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. మండల పరిధిలోని పోసాన్‌పల్లిలో మంగళవారం శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజల్లోకి ఎప్పటికప్పుడు తీసుకెళ్తు పార్టీని మరింత బలోపేతం చేద్దామన్నారు. పేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న కాంగ్రెస్ సర్కారుకు ప్రతి ఒక్కరూ అండగా నిలువాలన్నారు. కార్యక్రంలో పార్టీ నాయకులు కాగిత శ్రీనాథ్‌రెడ్డి, సానాది భాస్కర్, లింంగపల్లి కనకరాజు, వెంకి కనకయ్య, పంజాల మల్లేశం, జంగని రవి, ఎర్రుల రాజు,తురాయి నవీన్, ఎంటే శ్రీనివాస్, బొచ్చు ఎల్లయ్య యాదవ్, రాగం ప్రభాకర్, ఎరుపుల కృష్ణ, జనగాం శ్రీకాంత్, బుడిగే అశోక్, ములుగు బద్దిరాజు, పుట్ట రమేష్, కిరణ్, చింతల రమేష్, గ్రామ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించండి
### -మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య

**గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త):** ఇంటి పన్నులు, నల్లా బిల్లులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య కోరారు. మంగళవారం పట్టణంలో జరుగుతున్న శానిటేషన్ పనులను పరిశీలించడం తో పాటు బకాయి ఉన్న ఇంటి పనులను వసూలు చేయించడం జరిగింది. అలాగే 14వ వార్డులో త్రాగునీటి సరఫరా పైపు మరమ్మతు పనులను, 16వ వార్డులో కల్వర్టులను పరిశీలించారు. తడి, పొడి చెత్తను వేరుచేసే విధానాన్ని ప్రజలకు తెలియజేయాలని శానిటేషన్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్ ఏ.రవీందర్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటర్ల లిస్టును పరిశీలించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు

**నర్సాపూర్ ఫిబ్రవరి 11. ప్రభాతవార్త :** ఎమ్మెల్సీల ఓటర్ల లిస్టును బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ పరిశీలించారు. మంగళవారం నర్సాపూర్లో బిజెపి జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ టీచర్స్ ఎమ్మెల్సీ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ లిస్ట్ లను పరిశీలిం చారు. అనంతరం ఓటర్ లిస్ట్ లను పరిశీలించి ఇన్చార్జి లకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జీలు నారాయణరెడ్డి, నాగేష్ గౌడ్, బీజేవైఎం శక్తి కేంద్రం ఇంచార్జి శ్యామ్ గౌడ్, బిజెపి నాయకులు పోతురాజు అనిల్, నర్సాపూర్ పట్టణ బీజేవైఎం ప్రధాన కార్యదర్శి మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సిరిధాన్యాలతోనే రైతు లోగిళ్లలో సిరి!

**పాపన్నపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** ఆరోగ్యం కోసం ఆహారం, ఆహారం కోసం వ్యవ సాయం ఒకే పంట పండించడం అనర్థదాయకం. సిరి ధాన్యాలు, పప్పు ధాన్యాలు, నూనె గింజల పంటలను ఒకే పొలంలో పక్క పక్కనే కలిసి సాగు చేయాలి. జీవ వైవిద్యంతోనే సాగుకు జవజీవాలు చేకూరుతాయని వ్యవసాయ కృషి విజ్ఞాన శాస్త్రవేత్త రవి చెబుతున్నారు

**పునాస ధాన్యాల సాగు ఎలా...**

సిరి ధాన్యాలైన కొర్రలు, సామలు అరికెలు, అండు కొర్రలు,ఉరలను ఆహారంగా తీసుకుంటే ఆరో గ్యం తమ ఆదీనంలోనే ఉంటుందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. సంగారెడ్డి జిల్లాలోని న్యాల్ కల్, జహీరాబాద్, రాయికోడ్, ఝరాసంగం, మొదుగంపల్లి, కోహీర్, అల్లాదుర్గం, వట్టిపల్లి తది తర మండలాల్లో రైతులు పాత పంటలను (సిరి ధాన్యాలు) సాగుచేసుకుంటూ వస్తున్నారు. జహీరా బాద్ పట్టణంలోని డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సంక్రాంతి పర్వ దినం రోజున 25 సంవత్సరాలుగా పాత పంటల జాతరను నిర్వహిస్తూ పాత పంటల ప్రాముఖ్యతపై రైతులకు వివరిస్తూ వస్తున్నారు.

**మిశ్రమ సాగుతో దిగుబడి బాగు...**

మిశ్రమ పంటల సాగుతో రైతులు అధిక దిగు బడిని పొందే అవకాశాలు ఉంటాయి. రైతులు వ్యవ సాయ భూమిలో 20 శాతం అడవిని, 80 శాతం పంటలను పండించుకోవాలి. సాగుకు ఎంపిక చేసు కున్న పొలంలో 60 శాతం విస్తీర్ణంలో కొర్రలు, సామలు, ఆరెకెలు, తైదలు,అండు కొర్రలు, ఊదలు 30 శాతం విస్తీర్ణంలో కంది, పెసర, వేరుశనగ, మినుములులాంటి పప్పు ధాన్యాలను 10 శాతం విస్తీర్ణంలో నువ్వులు, కుసుమలు, వేరుశనగ లాంటి నూనె గింజలను పక్కపక్కనే సాగు చేసుకోవాలి.

**మెట్ట..సిరి ధాన్యానికి దిట్ట...**

సిరి ధాన్యాలైన కొర్రలు, అరికెలు, సామలు, తైదలు, అండకొర్రలు, ఊదలకు అంతగా సారవంతం కాని మెట్ట భూములు అనుకూలంగా ఉండటమే కాకుండా నాలుగు వర్షాలు కురిస్తే సాగుకు పెద్దగా నీరు అవసరం ఉండదు. ఒక్క కిలో సిరి ధాన్యాల పంటలకు 300 లీటర్ల నీరు సరిపోతుందని వ్యవ సాయ శాస్త్రవేత్త రవి, మండల వ్యవసాయ అధికారి నాగ మాధురి సూచిస్తున్నారు. నీటి వనరులు లేని భూములతో పాటు తక్కువ నీటితో సాగుకు ప్రధాన ఆహార పంటలుగా పునాస ధాన్యాలను పండించడమే మేలని ప్రతి రైతు గ్రహించాల్సిన అవసరం ఉంది.

**మోనో కల్చర్ విడి విశ్రమ సాగు చేయాలి...**

పాలం మొత్తం ఒకే రకం పంటను పండించడం కంటే మిశ్రమ పంటల సాగువైపు రైతులు పరుగులు పెట్టాల్సిన అవసరం ఉంది. ఒకే పంటను సాగు చేస్తే సిరి ధాన్యాలకు కూడా కత్తెర పురుగు తెగులు సోకే అవకాశాలు ఉంటాయి. కత్తెర తెగులు నివా రణకు సీతాఫలం ఆకులు, నువ్వులు, గోంగూర (పుండికూర), వేరుశెనగలాంటి పంటలను మిశ్రమ పంటలుగా సాగు చేసుకోవాలి. ఒకే పంటను సాగు చేసుకుంటే ఒక పురుగు నివారణ అయినా మరొక పురుగు పంటకు సోకుతుంది. అందుకు రైతులు మిశ్రమ పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వడం లాభదాయకమని చెప్పడం అతిశయోక్తి కాదు

## మోటారుసైకిల్‌పై కుంభమేళాకు వెళ్ళిన శివస్వాములు


బైక్‌పై వెళ్ళివచ్చిన స్వాములను సన్మానిస్తున్న స్వాములు

**నవాబుపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**
పవిత్రమైన కుంభమేళాలో సరిగంగ స్నానమాచరించడానికి మండలపరిధి లోని లింగంపల్లి గ్రామానికిచెందిన సిహెచ్ చందు, చక్రంపల్లి గ్రామానికి చెందిన ప్రశాంత్‌లు ఈనెల 7న స్వగ్రామం లింగంపల్లి గ్రామంనుండి మోటారుసైకిల్‌పై ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌లో జరుగుతున్న కుంభమేళాకు చేరుకుని ఆదివారం కుంభమేళాలో పవిత్ర స్నానమాచరించి అక్కడినుండి పవిత్రమైన పుణ్యక్షేత్రం కాశీకివెళ్ళి కాశీనాథుడి దర్శనం చేసుకుని వారు మంగళవారం ఉదయం స్వగ్రామం చేరుకున్నారు. ఈసంర్భంగా గ్రామానికి చెందిన శివస్వాములు వారిని ఘనంగా సన్మానించి, అభినందించారు. దాదాపు 3.5వేల కిలోమీటర్ల దూరం ప్రయాణంచేసి క్షేమంగా స్వగ్రామం చేరుకున్నందుకు వారు భగవంతుని కృపకు పాత్రులయ్యారని స్వాములు అన్నారు. యువతలో భక్తిభావం అలవడితే సమసమాజస్థాపన జరుగు తుందని వారు చెప్పారు. ఇదేస్ఫూర్తి కొనసాగించాలని వారు కోరారు. స్వాములను సన్మానించినవారిలో కరుణాకర్, పాండు, శివయ్య, తదితరులు ఉన్నారు.

## సేవాలాల్, మరియమ్మల విగ్రహప్రతిష్ఠ

**చౌడపూర్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**
వికారాబాద్‌జిల్లా చౌడపూర్ మండలపరిధిలోని మక్త వెంకటాపూర్‌గ్రామం లో నూతనంగానిర్మిస్తున్న గిరిజనుల ఆరాధ్యదైవం సేవాలాల్, మరియమ్మ యాడిలా విగ్రహప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలు గురువారం 13వ తేది నుండి ప్రారంభమవుతున్నాయని ఆలయనిర్మాణ కమిటీసభ్యులు తెలిపారు. కార్యక్రమాల్లోభాగంగా సేవాలాల్ మహారాజ్, మరియమ్మ దేవతల విగ్రహాలతోపాటు నాభిశిల, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు ఉంటాయని, 13వ తేదీన గణపతిపూజ, అఖండ దీపారాధన, విగ్రహాలకు అభిషేకం, 14వతేదీన మంటపారాధన మహాస్నాపనం, విభిన్న కార్యక్రమాలు, శనివారం 15వతేదీన విగ్రహాల ప్రాణప్రతిష్ఠ విగ్రహసందర్శన, పూర్ణాహుతి మహామంగళహారతిలాంటి విశిష్టకార్యక్రమాలు ఉంటాయని ఉత్సవనిర్వహణ కమిటీసభ్యులు తెలిపారు. ఉత్సవకార్యక్రమాల్లో భక్తులు అధికంగా పాల్గొనాలని నిర్వాహకులు తెలిపారు.

## సిఎంని కలిసిన కాంగ్రెస్ నాయకులు



సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన కొడంగల్ కాంగ్రెస్ నాయకులు

**కొడంగల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కొడంగల్ మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం హైద్రాబాద్ జూబ్లీహిల్‌లోని సిఎం నివాసంలో కొడంగల్ మండలకాంగ్రెస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ దాము, కాంగ్రెస్ జిల్లానాయకులు సోమశేఖర్, దస్తప్ప తదితరులు సిఎంను కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఈసందర్భంగా త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషి చేయాలని సిఎం సూచించినట్లు వారు తెలిపారు.

## డిటిఓని కలిసిన పిఆర్‌టియు నాయకులు


డిటిఓకు డైరీ అందజేస్తున్న పిఆర్‌టియు సంఘం నాయకులు

**తాండూరు టౌన్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**
తాండూరు డిటిఓ వెంకటరమణని పిఆర్‌టియు నాయకులు కలిసి టిఎస్ డైరీ అందించారు. అదేవిధంగా ఐటి, ఫార్మ్-16 సంబంధిత సమస్యలపై ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై డిటిఓతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన సానుకూలంగాస్పందించారు. పిఆర్‌టియు టిఎస్‌రాష్ట్ర కార్యవర్గసభ్యులు జిహెచ్ఎం కృష్ణయ్య, అగ్గనూర్ జిహెచ్ఎం కృష్ణయ్య, బెన్నూర్ హెచ్ఎం సంగమేశ్వర్, కార్యవర్గసభ్యులు శెట్టి విజయకుమార్, రాంచెందర్, నెహ్రూ చౌహాన్, షాఫీలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గ్రామాల ప్రగతిపై ప్రత్యేక దృష్టి పెట్టాం

**-గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి**

**షాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పల్లెల్లో ప్రగతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో కృషి చేస్తుందని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. షాబాద్ మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పిసరి సురేందర్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ కావలి చంద్రశేఖర్ లతో కలిసి మంగళవారం భూమిపూజ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. షాబాద్ మండల పరిధిలోని హైతాబాద్ గ్రామంలో రూ.10 లక్షలు, పెదవేడు గ్రామంలో రూ. 35 లక్షలు, నాన్ ధార్ఖాన్పేట్ గ్రామంలో రూ.ఐదులక్షలు, లింగారెడ్డి గూడ గ్రామంలో రూ.5లక్షల సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పల్లెల అభివృద్ధి పైనే ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు తెలిపారు. ప్రతి గ్రామానికి పక్కా రహదారి ఉండేలా చర్యలు తీసుకుంటున్నాడని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు మొహమ్మద్ ఖాజామీయా పటేల్, జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, లింగం, శేఖర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు వెంకట్‌రెడ్డి, కుమ్మరి చెన్నయ్య, సర్దార్‌నగర్ మార్కెట్‌కమిటీ డైరెక్టర్ నర్సింలుగౌడ్, మాజీ ఉపసర్పంచ్ నారాయణరెడ్డి, నాయకులు అత్తిలి శ్రీనివాసరెడ్డి, సుభాష్‌రెడ్డి, శేఖర్, కిషోర్‌నాయక్, వెంకట్‌రెడ్డి, మల్లారెడ్డి, ఎండి బురాన్, దస్తగిరి, కృష్ణ, యాదయ్య, ప్రవీణ్, శ్రీరాములు, నర్సింలు, శేఖర్‌రెడ్డి, పద్మారెడ్డి, రాఘవేంద్రస్వామి, రవి, గ్రామస్థులు, నాయకులు, పాల్గొన్నారు.

## జిల్లా బిజెపి అధ్యక్షుడికి ఘనంగా సన్మానం

**శామీర్‌పేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**
జిల్లా బిజెపి నూతన అధ్యక్షుడు బుద్ది శ్రీనివాస్‌ను నారాయణపూర్ గ్రామంలోని సదానంద ఆశ్రమంలో ఘనంగాసన్మానించారు. మంగళవారం మూడు చింతలపల్లి మండలంలోని నారాయణపూర్ గ్రామ సదానంద ఆశ్రమంలో బుద్ది వంశస్థులు, బుద్ది కుటుంబాల వారు ఘనంగా సన్మానించి అభినందించారు. మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షుడుగా బుద్ది శ్రీనివాస్ ఎన్నిక కావటం సంతోషంగా ఉందని అన్నారు. జిల్లా స్థాయిలో బిజెపి అధ్యక్ష పదవి దక్కటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుద్ది సత్తయ్య, బుద్ది రాజయ్య, బుద్ది అంజనేయులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసమే విజయానికి సోపానం

**-వ్యక్తిత్వవికాస నిపుణులు మహేంద్రగురు**



పూజలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

**ఆమనగల్లు, ఫిబ్రవరి11, ప్రభాతవార్త:**
ఏరంగంలోనైన విజయం సాధించాలంటే ఆత్మ విశ్వాసంతోనే సాధ్యమని ప్రముఖ వ్యక్తిత్వవికాస నిపుణులు మహేంద్రగురు, ఐక్యత ఫౌండేషన్ వ్యవస్థాపకచైర్మన్, తెలంగాణ టాస్క్ సిఓఓ సుంకి రెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులు అనవసరపు ఒత్తిళ్ళకు గురికాకుండా, ప్రశాంతతతో హాజరయితే విజయం సులభంగా సాధించవచ్చని వారు పిలుపునిచ్చారు. గురువులతోపాటు తల్లిదండ్రులు కూడా విద్యార్థులను ప్రోత్సహించే బాధ్యతను స్వీకరిస్తే వారు తప్పకుండా రాణిస్తారని పేర్కొన్నారు. ఐక్యతఫౌండేషన్, ట్రస్మా ఆమనగల్లు డివిజన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల పదవతరగతి విద్యార్థులకు వ్యక్తిత్వవికాసంపై మంగళవారం పట్టణంలోని శ్రీలక్ష్మీ గార్డెన్స్‌లో ప్రేరణసదస్సు నిర్వహించారు. ఆమనగల్లు,మాడ్గుల,తలకొండపల్లి, కడ్తాల, వెల్దండ మండలాలకు చెందిన వందలాది మంది విద్యార్థులు హాజరైనారు. ప్రముఖ వ్యక్తిత్వవికాస నిపుణులు మహేంద్రగురు విద్యార్థుల నడవడిక, పోటీపరీక్షలలో అవలంబించవలసిన విధానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈమేరకు ట్రస్మా ఆమనగల్లుడివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన అవగాహన కార్యక్రమంలో మహేం దగురు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆరోగ్య సూత్రాలు చిన్నతనంనుండే పాటించాలని సూచించారు. కాలక్షేపానికి ప్రాధాన్యతనివ్వకుండా మహనీయుల జీవితచరిత్రలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటుంటే గెలుపుకు మార్గం ఏర్పరుచుకున్నట్లు జరుగుతుందని ఆయన వివరించారు. గెలుపోటములు సర్వసాధారణమని, ఓటములు గెలుపుకు సోపానాలుగా మార్చుకోవాలని, ఎక్కడా నిరుత్సాహానికి గురికాకుండా కలలను సాకారం చేసుకునే దిశగా ముందుకు సాగాలని సూచించారు. అలాగే పాఠశాలస్థాయి నుండి ప్రతివిద్యార్థి నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. సరైననిద్ర, ధ్యానం మానసికప్రశాంతతకు దోహద పడతాయన్నారు. విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించడం అభినందనీయమని ఆమనగల్లు ఎంఈఓ పాండు, తలకొండపల్లి ఎంఈఓ చంప్లా నాయక్ నిర్వహకులు ఐక్యత ఫౌండేషన్ అధ్యక్షులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిపై ప్రశంసలు కురిపించారు. ప్రేరణ తరగతులకు హాజరైన విద్యార్థులకు ఐక్యత ఫౌండేషన్‌వారు భోజనవసతి కల్పించారు. కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర, జిల్లా, మండల ప్రతినిధులు టి.వెంకటయ్య, చుక్కా అల్లాజీగౌడ్, అవ్వారి శివలింగం, శ్రీరామ్, గోలి శ్రీనివాసులు, రమేశ్, జంగయ్య, కమటం శేఖర్, శ్రీనివాస్‌గౌడ్, మహమూద్, సుధీర్‌రెడ్డి, ఆంజనేయులు, అశోక్, సంజీవ్‌కుమార్, కోట్ల వెంకటేశ్, లక్ష్మయ్య, తిరుమలేశ్‌గౌడ్, తిరుపతయ్య, రామన్‌గౌడ్, బిజూ, ఐక్యత ఫౌండేషన్‌సభ్యులు అభినవ్‌రెడ్డి, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్, నరేంద్రగౌడ్, చంద్రశేఖర్, శివ, కొండల్‌రెడ్డి, కృష్ణయాదవ్‌లున్నారు.

## కామ్రేడ్ తాండ్ర కుమార్ వర్ధంతిని జయప్రదం చేయాలి

**-ఎంసిపిఐ(యు) వికారాబాద్‌జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్‌రెడ్డి**



కరపత్రాన్ని విడుదల చేస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**
ఎంసిపిఐ(యు) పొలిట్‌బ్యూరో సభ్యుడు, తెలంగాణ రాష్ట్రకార్యదర్శి అమర జీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ 3వ వర్ధంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఫిబ్రవరి 14నుండి 21వరకు జరుగు కార్యక్రమాలను జయప్రదం చేయాలని యంసిపిఐ(యు)వికారాబాద్ జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించి కరపత్రాన్ని వికారాబాద్ పట్టణంలోని మారుతీనగర్‌లో విడుదలచేశారు. అనంతరం ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ, ఎంసిపిఐ(యు) పొలిటిబ్యూరో సభ్యులుగా, తెలంగాణరాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న సమయంలో అనారోగ్యంతో బాధపడుతూ 2022 ఫిబ్రవరి 14న అమరులైన కామ్రేడ్ తాండ్ర కుమార్ 3వ వర్ధంతి కార్యక్రమాన్ని 2025 ఫిబ్రవరి 14నుండి 21వరకు రాష్ట్రవ్యాప్తంగా భూమి, ఇళ్ళు, ఇళ్లస్థలాలు, ప్రభుత్వవిధానాలు-మన కర్తవ్యం అనే అంశంపై సభలు సమావేశాలు జరుపుతున్నామని తెలిపారు. ఫిబ్రవరి 14న మొదటిరోజు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మియాపూర్ క్రాస్‌రోడ్డు వద్దగల తాండ్ర కుమార్ భారీస్తూపంనుండి టేకు నరసింహ నగర్‌వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం టేకు నరసింహనగర్‌లో కామ్రేడ్ తాండ్ర కుమార్ విగ్రహావిష్కరణ, సభ జరుగుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమానికి యంసిపిఐ(యు) అఖిలభారత ప్రధానకార్యదర్శి మద్దికాయల అశోక్, ఓంకార్, బిఎల్ఎఫ్ చైర్మన్ నల్ల సూర్యప్రకాష్, వామ పక్ష కమ్యూనిస్టు పార్టీల రాష్ట్ర నాయకులు, యంసిపిఐ(యు) రాష్ట్రనాయకత్వం, వివిధజిల్లాలనుండి పార్టీశ్రేణులు ప్రజా సంఘాల నాయకులు హాజరవుతారని తెలిపారు. భూమి, ఇళ్ళు, ఇళ్లస్థలాలు కోసం, పేదప్రజల విముక్తి కోసం, పాలకవర్గాల తప్పుడువిధానాలపై కామ్రేడ్ తాండ్ర కుమార్ రాజీలేని పోరాటంచేశారని గుర్తుచేశారు. కామ్రేడ్ తాండ్ర కుమార్ 3వ వర్ధంతి సందర్భంగా ప్రజాచైతన్య కార్యక్రమం చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యంసిపిఐ(యు) జిల్లాకమిటీ సభ్యులు ఎ.సంగమ్మ, యం. రామ్‌చందర్, అమృతమ్మ, సభ్యులు కిషన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల నిర్వహణపై అధికారులకు శిక్షణ


శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

**పరిగి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**
వికారాబాద్‌జిల్లా పరిగి అసెంబ్లీ నియోజకవర్గంలోని ఐదుమండలాల అధికారులకు స్థానిక ఎన్నికల నిర్వహణకై శిక్షణ సమావేశం నిర్వహించారు. స్టేజ్ 1, స్టేజ్ 2 ఆఫీసర్లకు నస్కల్ రైతువేదికలో శిక్షణ అందించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పరిగి, పూడూరు మండలాలు, మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు దోమ, కులకచర్ల, చౌడాపూర్ మండలాల స్టేజ్ 1, స్టేజ్2 అధికారులకు వికారాబాద్‌జిల్లా టిఓటిలు ఎం.గోపాల్ జిహెచ్ఎమ్, అంజయ్య జిహెచ్ఎమ్, బి కృష్ణారెడ్డి జిహెచ్ఎమ్‌లు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ఆర్డీవో వాసుచంద్ర, డిపిఓ జయసుధ, పరిగి ఎంపిడివో కరీం, ఆయామండలాల ఎంపిడివోలు, ఎంపిఓలు తదితరులు పాల్గొన్నారు.

## బిసి ఉద్యమాన్ని బలోపేతం చేసే శక్తి మహిళలదే .!

**-బిసి సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్‌కుమార్**


సమావేశంలో పాల్గొన్న నేతలు

**తాండూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**
బిసి ఉద్యమాన్ని బలోపేతంచేసే శక్తి మహిళలదే అని, రాజకీయాలలో సమానవాటా కోసం కలిసికట్టుగా పోరాడాలని బిసి సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్‌కుమార్ అన్నారు. మంగళవారం తాండూరు పట్టణంలోని విశాల్‌మార్ట్‌వద్ద బిసిసంఘం తాండూరు నియోజకవర్గ అధ్యక్షురాలు అనిత ఆధ్వర్యంలో నియోజకవర్గ మహిళాకార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సయ్యద్ షుకూర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు మధులత తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, 77ఏళ్ల భారత స్వాతంత్ర్యంలో బిసిలకు సమానవాటా దక్కకపోవడం శోచనీయమన్నారు. అగ్రకులాలే క్రియాశీలకంగా ఎదిగి బిసిలను బిచ్చగాళ్లలాగానే చూస్తున్నారని మండిపడ్డారు. రాజకీయాల్లో బిసిలకు సమానవాటా దక్కాలంటే పార్టీలు, కులమతాలను పక్కనపెట్టి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. బిసిల ఉద్యమాన్ని బలోపేతంచేసే శక్తి మహిళలల్లో ఉందని అన్నారు. వచ్చే స్థానికసంస్థల ఎన్నికల్లో జనరల్ వచ్చే ప్రతిచోట మహిళలు పోటీచేసేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. రాజకీయపార్టీలు బిసికులాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలు చేస్తాయని, ఆ ఉచ్చులో ఏమాత్రం పడరాదని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు మంజుల, విజయలక్ష్మి, కార్యదర్శి జగదీశ్వరి, నాయికోటి జ్యోతి, వివిధమండలాల మహిళాకార్యవర్గ సభ్యులు, వివిధకులసంఘాల నాయకులు, విద్యార్థిసంఘాల నేతలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు, బ్యాంకుల ఋణాలపై సమీక్ష



సమావేశంలో మాట్లాడుతున్న లీడ్‌బ్యాంక్ మేనేజర్ శివప్రసాద్

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**
ప్రభుత్వ పథకాలకు సంబంధించి బ్యాంకులు సకాలంలో లబ్దిదారులకు ఋణాలను మంజూరు చేయాలని లీడ్‌బ్యాంకు మేనేజర్ సి.శివప్రసాద్ అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలోని మండల మహిళా భవనంలో మంగళవారం ఘట్‌కేసర్, పోచారం మున్సిపాలిటీలు, మండలాలకు సంబంధించి 2024 డిసెంబర్ త్రైమాసికానికి జెఎంఎల్‌బిసీ/బిఎల్‌బిసీ సమావేశం నిర్వహించారు. బ్లాక్ కన్వీనర్-పోచారం కెనరాబ్యాంక్ అధికారుల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బ్యాంకుశాఖలకు డేటా వివరాలను తెలియజేశారు. పెండెన్సీ క్లియరెన్స్ చేయాలని ఎల్‌డిఎం సూచించారు. కొత్త పథకాలు, ప్రభుత్వ పథకాల సాధారణ మార్గదర్శకాలపై అధికారులు చర్చించారు. ఎపిఎం తావుర్యానాయక్, ఎస్‌టి కార్పొరేషన్ అధికారి నర్సింగ్‌రావు, మెప్మా సిబ్బంది కె.నరసింహులు, డిపిసీ ఐసిఓ మాధురి, ఎఫ్ఎల్‌సీ సుధాకర్, సిఎఫ్ఎల్ సభ్యులు, ఆయా బ్యాంకుల శాఖల నుంచి బ్యాకర్లు పాల్గొన్నారు.

# బెల్కటూర్ బ్రిడ్జ్ కు బిఎంఆర్ బ్రిడ్జ్‌గా నామకరణం చేయాలి


బ్రిడ్జ్ పనులు పరిశీలిస్తున్న యూత్‌కాంగ్రెస్ నాయకులు అనిల్‌కుమార్

**వికారాబాద్‌జిల్లాప్రతినిధి, ఫిబ్రవరి11, ప్రభాతవార్త:**
బెల్కటూర్ బ్రిడ్జ్‌కు బదులుగా బిఎంఆర్ బ్రిడ్జ్‌గా నామకరణం చేయాలని యూత్‌కాంగ్రెస్ నాయకుడు, నియోజకవర్గ అధ్యక్షుడు తుపాకుల అనిల్ డిమాండ్ చేశారు. బెల్కటూర్ బ్రిడ్జి పనులను శరవేగంగా పూర్తిచేస్తున్నారు. పనులను పర్యవేక్షించిన యూత్‌కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గ అధ్యక్షుడు తుపాకుల అనిల్‌కుమార్, మండలప్రెసిడెంట్ సుధాకర్,సునీల్,సుధీర్. నియోజకవర్గ అధ్యక్షుడు అనిల్ మాట్లాడుతూ, పదుల సంవత్సరాలుగా ఇదే రోడ్డుపైనుండి తిరుగుతూ ఎమ్మెల్యేలు అయ్యారని, ఎంపిలు అయ్యారని, మంత్రిపదవులు సైతం చేపట్టారని ఎంతమంది ప్రజాప్రతినిధులను అడిగినా బ్రిడ్జిపనులు మొదలుపెట్టలేకపోయారని గుర్తుచేశారు. మాబాధలు అర్థంచేసుకొని గెలిచిన సంవత్సరంలోపే బెల్కటూర్ బ్రిడ్జిపనులు మొదలుపెట్టి శరవేగంగా ఒకటి రెండునెలల్లో పూర్తి చేయాలని దృఢ సంకల్పంతో తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ కృషి చేస్తున్నారని అన్నారు. ఇకపై కర్ణాటక నుండి వచ్చేవారికి, ఓగిపూర్, కరణ్‌కోట్, చంద్రవంచ, చిట్టిఘనపూర్, బెల్కటూర్, వీరారెడ్డి పల్లివంటి మరికొన్ని గ్రామాల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు వర్షాకాలంలో తలెత్తవని, రవాణా సౌకర్యం సాఫీగా జరుగుతుందని గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.

## మంచినీటి ఫిల్టర్ ఏర్పాటు చేసిన మాజీ కౌన్సిలర్



**ఆదిభట్ల ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని శేరిగూడ లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత కొంతకాలంగా మంచినీటి సరఫరా లేక ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న 15వ వార్డు మాజీ కౌన్సిలర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అల్వాల వెంకటరెడ్డి స్పందించి 25 వేల రూపాయల ఖర్చుతో కొత్త వాటర్ ఫిల్టర్ ను ఏర్పాటు చేయించారు. మంగళవారం ఉదయం 10 గంటలకు పాఠశాలలోని ఫిల్టర్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులువిద్యార్థుల సమక్షంలో ప్రారంభి ంచారు. ఈ కార్యక్రమానికి మొద్దు అంజిరెడ్డి, మన్నెం హనుమంత్ రెడ్డి, కాయితి మోహన్‌రెడ్డి, కంబాలపల్లి సురేందర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్ షూటింగ్‌లో మాస్టర్ బుల్లిరాజు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, ఫిబ్రవరి 11 :** ప్రతిభకు ఎల్లలు లేవని నిరూపిస్తున్నాడు బాలనటుడు రేవంత్ (బుల్లిరాజు). సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో సినీ హీరో విక్టరీ వెంకటేష్ కుమారుడిగా నటించి నటుడిగా మంచి గుర్తింపు పొందాడు. ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌కు ఓ షూటింగ్ నిమిత్తం వచ్చాడు. ప్రముఖ నిర్మాత దిల్‌రాజు కుమారుడికి సంబంధించిన ప్రాజెక్టులో బుల్లిరాజు నటిస్తున్నాడు. ఇందులో భాగంగా బాలనటుడు బుల్లిరాజును షాద్‌నగర్ జర్నలిస్టు కేపీ మంగళవారం కలుసుకున్నారు. షూటింగ్ సెట్‌లో ఎంతో సరదాగా అందరితో కలుపుగోలుగా బుల్లిరాజు అందరితో మాట్లాడాడు. గబ్బర్‌సింగ్ ఫేమ్ రెమ్సన్ రాజు, జీవా బృందం కబ్జా సన్నివేశాల్లో నటించారు. ఇదిలా ఉంటే ప్రస్తుతం ఎవరి నోట విన్నా బుల్లిరాజు (రేవంత్) పేరు వినిపిస్తోంది. రేవంత్ గత సంవత్సరం మే నెలలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో జనసేన తరుపున ప్రచారం చేశాడు. ప్రచార వీడియోను ఇన్‌స్టాగ్రామంలో పోస్టు చేయగా అది కాస్తా వైరల్‌గా మారడంతో నిర్మాత దిల్‌రాజు, యువ దర్శకుడు అనిల్ రావిపూడి సంక్రాంతికి వస్తున్నాం సినిమాలోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఎక్కడికి వెళ్లినా గుర్తు పట్టి మరీ నువ్వు బుల్లిరాజువు కదా అని ప్రేక్షకులు అడుగుతున్నారని రేవంత్ సంతోషం వ్యక్తం చేశాడు.

## వెల్జర్ల గ్రామ పంచాయతీ కార్మికుడి మృతి

**షాద్‌నగర్, ప్రభాతవార్త,ఫిబ్రవరి 11 :** ఫరూఖ్‌నగర్ మండలం వెలిజర్ల గ్రామ పంచాయతీలో గత 15 సంవత్సరాలుగా గ్రామ పంచాయతీలో వాటర్ మెన్‌గా సేవలందించిన యాదయ్య అనే కార్మికుడు ఇటీవల గ్రామంలో మంచినీటి వాల్ తిప్పుతుండగా కాలుపైన పడి ప్రమాదానికి గురయ్యారు. హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతిచెందిన కార్మికుడు యాదయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీఐటీయూజిల్లా అధ్యక్షుడుఎన్.రాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీను నాయక్ ప్రభుత్వాన్ని కోరారు.

**కార్మికుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి**

ఫరూఖ్‌నగర్ మండలం వెలిజర్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో వాటర్ మెన్‌గా పనిచేస్తూ విధి నిర్వహణలో ప్రమాదానికి గురై మృతిచెందిన యాదయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కార్మిక సంక్షేమ సంఘం నాయకుడు పినపాక ప్రభాకర్ డిమాండ్ చేశారు. యాదయ్య సుమారు గత 15 సంవత్సరాలకు పైగా వెలిజర్ల గ్రామ పంచాయతీ కార్మికుడిగా అనేక సేవలందించాడని, యాదయ్య గ్రామంలో అందరికీ సుపరిచితుడని అన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యలను పరిష్కరించాడానికి కృషి చేయాల్సిన ప్రభుత్వం తాత్సారం చేస్తుందని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి యాదయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

## కుంభమేళాకు వెళ్లి వస్తూ ఏడుగురు భక్తుల మృతి

**-ప్రమాదంపై ప్రభుత్వవిప్ మహేందర్‌రెడ్డి ఆరా**

**మేడ్చల్‌జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**
ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ్‌రాజ్ త్రివేణి సంగమంలో జరుగుతున్న మహాకుంభమేళా నుంచి తిరిగి వస్తూ జరిగిన రోడ్డు ప్రమాదంలో మేడ్చల్ జిల్లాకు చెందిన ఏడుగురు భక్తులు మృతిచెందారు. రోడ్డు ప్రమాద ఘటనపై ప్రభుత్వవిప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి ఆరా తీసి అధికారులతో మాట్లాడి మృతదేహాల తరలింపు, గాయపడిన ఇద్దరు భక్తులకు చికిత్స అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మేడ్చల్ జిల్లా ఉప్పల్‌నియోజకవర్గానికి చెందిన భక్తులు వ్యాన్‌లో కుంభమేళాకు వెళ్లి తిరిగి వస్తుండగా మధ్యప్రదేశ్ రాష్ట్రం జబల్‌పూర్ సమీపంలోని సిహోరా వద్ద నిలిపిఉన్న వీరి వాహనాన్ని ట్రక్కు ఢీకొట్టడంతో ప్రమాదం జరిగినట్లు తెలిపారు. నాచారం కార్తికేయనగర్‌కు చెందిన రాంపల్లి రవికుమార్, బౌరంపేట సంతోష్‌కుమార్, సోమవారం శశికాంత్, నాచారంకు చెందిన మల్లారెడ్డి, తార్నాకకు చెందిన ప్రసాద్, దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన గోల్కొండ ఆనంద్‌కుమార్‌లు ప్రమాదంలో మృతిచెందగా నాచారంకు చెందిన శ్రీరామ్ బాలకృష్ణ, సరూర్‌నగర్‌కు చెందిన సుంకుజ నవీన్‌లు గాయపడ్డారు. ప్రభుత్వవిప్ మహేందర్‌రెడ్డి ప్రమాదంపై జిల్లా యంత్రాంగంతో పాటు ఆర్‌డిఓ ఇతర అధికారులతో చర్చించి మృతదేహాలను నాగపూర్ నుంచి తెప్పించేందుకు వెంటనే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మహకుంభమేళా భక్తుల వాహనం ప్రమాదానికి గురి కావడం దురదృష్టకరమని బాధితులకు తగిన సాయం అందించేందుకు కృషి చేస్తామని మహేందర్‌రెడ్డి తెలిపారు.

## పల్లెవెలుగు బస్సుకు త్రుటిలో తప్పిన ప్రమాదం

**నందిగామ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**
నందిగామ మండల కేంద్రం శివారులో మంగళవారం ఉదయం పల్లె వెలుగు ఆర్టీసీ బస్సు అదుపుతప్పి కారున్ ఢీకొట్టిన ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. హైదరాబాద్ నుండి షాద్నగర్ వైపు వస్తున్న షాద్నగర్ డిపోకు చెందిన పల్లె వెలుగు ఆర్టీసీ బస్సు నందిగామ శివార్లో పాత జాతీయ రహదారిపై మంగళవారం ఉదయం నూజివీడు సమీపంలో అదుపుతప్పి కారును కొట్టిందని ప్రయాణికుల ద్వార తెలిసింది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న పలువురు ప్రభుత్వ ఉద్యోగులకు కూరగాయలు కాగ మరికొందరికి స్వల్ప గాయాలైనట్లు ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేశారు. పట్ట పగలు ఆర్టీసీ డ్రైవర్ అతివేగం, నిరక్ష ్యంతో బస్సు నడపడం తోనే ప్రమాదానికి దారితీసిందిని ప్రయాణికులు పేర్కొన్నారు. ప్రమాదంలో ఆర్టీసీ బస్సు ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జాయింది. ప్రమాదంలో గాయపడిన వారందరినీ ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటనపై నందిగామ పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.



నందిగామలో జరిగిన ఆర్టీసీబస్సు ప్రమాద దృశ్యం